www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
01.03.2024
సంపుటి:2 సంచిక:137

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక




## ఇంటింటికి ఫ్రీ కరెంట్

- కోటి ఇండ్లకు 300 యూనిట్ల సోలార్ పవర్
- దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం గుడ్‌న్యూస్
- 'పీఎం సూర్య ఘర్ యోజన' కు కేంద్రం ఆమోదం
- పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు రూ. 30వేలు రాయితీ
- అప్లికేషన్ల ప్రక్రియ షురూ చేసిన ప్రభుత్వం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కోటి ఇండ్లకు ఉచిత సౌర విద్యుత్ అందించే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకానికి కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. రూ.75 వేల కోట్ల నిధులతో ప్రారంభించిన ఈ పథకం కింద రూఫ్టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కోటి కుటుంబాలకు ఆర్థిక సాయం లభిస్తుంది. కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందగలుగుతారని వెల్లడించారు. ఇక పథకం కింద ఎంపికైన వారికి రూ. 30వేలు(1kw రూఫ్టాప్ సోలార్), రూ.60వేలు(2kw) చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తుందని చెప్పారు.

ఈ పథకం పేద, మధ్య తరగతి ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుతు ఉద్దేశించినది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు, తక్కువ ఆదాయం కలిగినవారు ఈ పథకానికి అర్హులు. రెసిడెన్షియల్ వినియోగదారులు, గ్రూప్ హౌసింగ్ సొసైటీ సభ్యులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఈ పథకం కోసం https://pmsuryaghar.gov.in/ వెబ్సైట్కు వెళ్లాలి. అక్కడ Apply For Rooftop Solar అనే ఆప్షన్పై క్లిక్ చేయాలి. అనంతరం మీ మొబైల్ నంబర్తో లాగిన్ అయ్యి సోలార్ రూఫ్టాప్ కోసం ఫామ్ను నింపాలి. ఆ తర్వాత మీకు డిస్కంల నుంచి 'ఫీజిబిలిటీ అప్రూవల్' వస్తుంది. ఆ తర్వాత డిస్కంలలో రిజిస్టరైన సరఫరా దారుల ద్వారా మీరు సోలార్ రూఫ్టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇన్స్టలేషన్ అయిపోయిన తర్వాత ప్లాంట్ వివరాలను సమర్పించి నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. నెట్ మీటర్ వచ్చాక మీ రూఫ్టాప్ను డిస్కం అధికారులు తనిఖీ చేసి 'కమిషనింగ్ సర్టిఫికెట్' ఇస్తారు. అనంతరం ఆ సర్టిఫికెట్తో పాటు క్యాన్సిల్ చేసిన బ్యాంక్ చెక్కును 'పీఎమ్ సూర్యఘర్' పోర్టల్లో అప్లోడ్ చేయాలి. ఆ తర్వాత 30 రోజుల్లో మీ అకౌంట్లలో సబ్సిడీ డబ్బులు జమ అవుతాయి.

**3 సెమీకండక్టర్ ప్లాంట్లకు పచ్చజెండా**

అంతేకాకుండా ఈ సమావేశంలో మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3 సెమీకండక్టర్ ప్లాంట్లకు పచ్చజెండా

..మిగతా 2 లో




## 11,062 పోస్టుల భర్తీకి..మెగా డీఎస్సీ

- నోటిఫికేషన్ రిలీజ్‌చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- తొలిసారిగా టీచర్ జాబ్స్‌కు ఆన్‌లైన్ ఎగ్జామ్
- మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు అప్లికేషన్లు
- గతంలో దరఖాస్తు చేసినవాళ్లు మళ్లీ చేసుకోవద్దు
- త్వరలో పరీక్ష తేదీలను ప్రకటిస్తామన్న విద్యాశాఖ
- జిల్లాల వారీగా పోస్టుల వివరాలు వెల్లడి

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో టీచర్ కొలువుల నగారా మోగింది. ఇటీవల 563 పోస్టులతో సర్కారు గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో 5,089 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయగా కొత్తగా ఈ నోటిఫికేషన్ ను ప్రకటించింది.


మొత్తం 11,062 ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 ఉద్యోగాలు ఉన్నాయి. గతంలో డీఎస్సీ దరఖాస్తు చేసుకున్నవారిని తాజా నియామకాలకు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు. తాజా ప్రభుత్వ ఉత్తర్వులకు

..మిగతా 2 లో

## 'ధరణి' మార్గదర్శకాలు జారీ

- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- అధికారాల బదలాయింపు
- తహసీల్దార్లు, ఆర్డీవోలు, సీసీఎల్ఏలకు బదిలీ
- సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ

..మిగతా 2 లో







..మిగతా 2 లో

## మేడారం హుండీల్లో నకిలీ కరెన్సీ

- 100 నోటుపై గాంధీ స్థానంలో అంబేద్కర్ ఫొటోలు
- 535 హుండీల్లో నిండుగా కానుకలు
- పది రోజుల పాటు కొనసాగనున్న లెక్కింపు
- హనుమకొండ టీటీడీలో కొనసాగుతున్న ప్రక్రియ



## హయత్ నగర్ లో ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

### సందడి చేసిన ప్రముఖ హీరోయిన్లు ఆశికా రంగనాథ్, అమృత అయ్యర్

**ఎల్బీనగర్, విశాల భారతి:**

తెలుగు రాష్ట్రాల్లో వస్త్రాభరణాలకు పేరెన్నికగన్న సీఎంఆర్ షాపింగ్ మాల్ హైదరాబాద్ నగరంలో 30వ బ్రాంచ్ ఏర్పాటు చేసింది. గురువారం హయత్‌నగర్‌లో ఈ షోరూంను ప్రారంభించింది. ఈ షోరూంను ప్రముఖ సినీ తారలు ఆశికా రంగనాథ్, అమృత అయ్యర్, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని సినీతార అమృత అయ్యర్ పేర్కొన్నారు. వినూత్నమైన

..మిగతా 2 లో



## రేవంత్.. దమ్ముంటే మల్కాజిగిరిలో పోటీ చేయ్

- ముఖ్యమంత్రిది పేమెంట్ కోటా
- మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు
- నాది మేనేజ్ మెంట్ కోటా అయితే రాహుల్, ప్రియాంక గాంధీది ఏం కోటా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :**

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తాను. సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలి. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానంలో ఇద్దరం పోటీ చేద్దాం. మీ సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలోనే తేల్చుకుందాం.. సేఫ్ గేమ్ వద్దు.. డైరెక్ట్ ఫైట్ చేద్దామంటూ రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలోనూ రేవంత్ సవాల్ చేసి పారిపోయారు. కొడంగల్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సవాల్ చేసి రేవంత్ పారిపోయారు. సవాల్ చేసి పారిపోయే రేవంత్ రెడ్డి మాటకు విలువేముంది..? తనది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంక గాంధీది ఏం కోటా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌ది పేమెంట్ కోటా.. డబ్బులిచ్చి పదవి తెచ్చుకున్నారు. పేమెంట్ కోటా కాబట్టే రేవంత్ ఢిల్లీకి పేమెంట్ చేయాలి. బిల్డర్లు, వ్యాపారులను బెదిరించి ఢిల్లీకి రేవంత్ కప్పం కట్టాలి. రేవంత్ సెస్‌పై త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రోడ్డెక్కుతారు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. ప్రభుత్వంలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి. మార్చి 2 నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిత్వాలపై కసరత్తు చేస్తాం. ఎంపీ అభ్యర్థిత్వాలపై కేసీఆర్ సమావేశాలు నిర్వహిస్తారని కేటీఆర్ తెలిపారు.

## ఇద్దరు పిల్లల నిబంధన సరైందే..

- ఇందులో ఏ వివక్ష లేదు
- సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- విధానపరమైన నిర్ణయంలో జోక్యం చేసుకోలేం



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

రాజస్థాన్ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా అమలు చేస్తున్న 'ఇద్దరు పిల్లల' నిబంధనలో వివక్ష లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఆ నిబంధనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఈ సందర్భంగా న్యాయస్థానం కొట్టివేసింది. రాజస్థాన్ రాష్ట్రంలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు. ఈ నిబంధన గత కొన్ని సంవత్సరాలుగా ఆ రాష్ట్రంలో అమలులో ఉంది. తాజాగా

..మిగతా 2 లో

## తెలంగాణలో 'కామ్రేడ్ల' దారెటు?

> పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఒక్కచోటైన పోటీ చేయాలని కమ్యూనిస్టులు పట్టుదలతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కనికరిస్తే కలిసి ఒక్క సీటులో పోటీ చేస్తామని సీపీఐ అంటుంటే.. ఇండియా కూటమిలో భాగమైన తమకు పొత్తులో ఒకసీటు ఇవ్వాలని సీపీఎం అంటోంది. పొత్తు పొడవకపోయిన పోటీ మాత్రం పక్కా అని ఎర్రసైన్యం తెగేసి చెబుతోంది.

- ఎంపీ ఎన్నికల్లో 'స్నేహ 'హస్తం' చాస్తున్న ఎర్రన్నలు!
- పట్టున్న ఒక్క చోటనైనా పోటీ చేస్తామని సంకేతాలు
- కాంగ్రెస్ తో పొత్తుపై సీపీఐ, సీపీఎం ఎదురుచూపులు?
- 'అసెంబ్లీ' తరహాలోనే కలిసి నడుద్దామంటున్న సీపీఐ
- 'ఇండియా కూటమి' సభ్యులవ్వడంతో ఒక్కటైనా ఓకే!
- ఖమ్మం, వరంగల్ కోసం పట్టుబడుతున్న కమ్యూనిస్టులు
- వ్యూహాత్మక మౌనం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ హైకమాండ్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్షాల పోటీపై ఇంకా క్లారిటీ రావడం లేదు. కాంగ్రెస్‌తో కలిసి వెళ్లాలని సీపీఐ, సీపీఎం భావిస్తున్నా.. పొత్తు చర్చలు మాత్రం పొడవడం లేదు. ఇప్పటికే 5 స్థానాలను సీపీఐ పార్టీ కాంగ్రెస్‌కు ప్రతిపాదించి ఏదో ఒక్క సీటు ఇచ్చినా చాలంటూ చెప్పింది. తమ కలయికతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అదే పంథాలో ఇప్పుడు పార్లమెంట్ లోనూ కలుపుకొని వెళ్లాలని నారాయణ అన్నారు.

**సీపీఐ ప్రతిపాదించిన స్థానాలు..**

ఖమ్మం, భువనగిరి, నల్గొండ, పెద్దపల్లి, వరంగల్ స్థానాలను సీపీఐ ప్రతిపాదించింది. ఆయా పార్లమెంట్ స్థానాల్లో తమ బలప్రదర్శనకు ర్యాలీలు కూడా చేయాలని డిసైడ్ అయింది. ఇందులో ఏ ఒక్క సీటు ఇచ్చినా రాష్ట్రమంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని సీపీఐ అంటోంది. మరో వామపక్షమైన సీపీఎం కూడా లోక్‌సభ ఎన్నికలకు తగ్గేదేలే అంటోంది. నాలుగైదు స్థానాలను పరిశీలించి బలమున్న ఏదో ఒకచోట పోటీ చేయాలని పార్టీ భావిస్తోంది. ఇటీవల జరిగిన సీపీఎం రాష్ట్ర విస్తృత సమావేశాల్లోనూ దీనిపై చర్చించారు. దేశంలో ఇండియా కూటమిలో కాంగ్రెస్‌తో

..మిగతా 2 లో




# ‘ధరణి’ మార్గదర్శకాలు జారీ

- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- అధికారాల బదలాయింపు
- తహసీల్దార్లు, ఆర్డీవోలు, సీసీఎల్‌ఏలకు బదిలీ
- సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ సమస్యలు, పరిష్కారాలపై ఇప్పటికే కమిటీ వేసిన విషయం తెలిసిందే. తాజాగా ధరణి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ పోర్టల్ సమస్యల పరిష్కారానికి అధికారాలను బదలాయించింది. ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్న ధరణి పోర్టల్ అధికారాలు ఇప్పుడు తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, సీసీఎల్ఏలకు బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఏ స్థాయి అధికారికి ఎలాంటి అధికారాలు ఉంటాయో ఈ మార్గదర్శకాల్లో రాష్ట్ర సర్కార్ వెల్లడించింది.

**ధరణి సమస్యలపై ప్రత్యేక డ్రైవ్**

17 రకాల మాడ్యూల్స్‌కు సంబంధించి సవరింపుల కోసం వచ్చిన అప్లికేషన్ల సంఖ్య 2.45 లక్షలకు చేరుకుంది. ధరణి పోర్టల్లో సవరింపుల కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు సంఖ్య 2,45,037గా ఉంది. పట్టాదారు పాస్ పుస్తకాల్లో డేటా కరెక్షన్ కోసం లక్షకుపైగా అప్లికేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. రికార్డుల అప్డేషన్ పేరుతో నిషేధిత జాబితా పార్ట్‌బి లో 13.38 లక్షల ఎకరాలు ఉన్నాయి. అలాగే ఎలాంటి కారణాలు లేకుండా నిషేధిత జాబితాలో 5.07 లక్షల ఎకరాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి 1 నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఇంటింటికి ఫ్రీ కరెంట్

**మొదటిపేజీ తరువాయి**

ఊపింది. వీటి నిర్మాణాన్ని 100 రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. దీంతో పాటు ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్(ఐబీసీఏ) ప్రధాన కార్యాలయాన్ని భారత్లో ఏర్పాటు చేసుకునేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 202728 వరకు ఐదేళ్ల కాలానికి రూ.150 కోట్ల బడ్జెట్కు కూడా ఆమోదం తెలిపింది.



# 11,062 పోస్టుల భర్తీకి..మెగా డీఎస్సీ

**మొదటిపేజీ తరువాయి**

అనుగుణంగా, పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం కొత్తగా మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 2024 మార్చి 4వ తేదీ నంచి పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్ లో https://schooledu.telangana.gov.in లో నోటిఫికేషన్ అందుబాటులోకి రానుంది. అదే రోజు నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది.

**జిల్లాల వారీగా ఖాళీలు**

కొత్తగా విడుదలై డీఎస్సీ నోటిఫికేషన్ లోని ఖాళీలను జిల్లాల వారీగా చూస్తే . హైదరాబాద్ జిల్లాలో ఎస్జీటీ పోస్టులు 537 అత్యధికంగా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో కేవలం 21 మాత్రమే ఉండగా . స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 176 ఉన్నాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 26 పోస్టులు మాత్రమే ఉన్నాయి.ఆదిలాబాద్ జిల్లాలో 74 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా ఎస్టీటీలు 209గా ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 383 ఎస్జీటీ ఖాళీలు ఉన్నాయి. హన్మకొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 158 ఉండగా... ఎస్జీటీ ఉద్యోగాలు 81 ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలో చూస్తే...స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 99 ఉన్నాయి. ఎస్జీటీ ఉద్యోగాలు 161గా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 86 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా...224 ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో 84 స్కూల్ అసిస్టెంట్ లు ఖాళీగా ఉంటే... 137 పోస్టులు ఎస్జీటీలు ఉన్నాయి.

అప్లికేషన్ ప్రాసెసింగ్ , రాత పరీక్ష కోసం చెల్లించాల్సిన రుసుము ఒక్కో పోస్ట్‌కు రూ.1000/చెల్లించాలి. వేర్వేరు పోస్టలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ఒక్కో పోస్ట్‌కు విడిగా రూ. 1000/ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసే ప్రతి పోస్ట్‌కు వేర్వేరు దరఖాస్తులను సమర్పించాలి. మార్చి4 వ తేదీ విద్యాశాఖ వెబ్‌సైట్‌లో https://schooledu.telangana.gov.in ఫీజు చెల్లింపు గేట్‌వే లింక్ ద్వారా క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ / నెట్‌బ్యాంకింగ్ ద్వారా ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. ఏప్రిల్ 2వ తేదీతో ఫీజు చెల్లింపు గడువు ముగియనుంది. ఏప్రిల్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూర్తి చేయడానికి దశల వారీ విధానాన్ని మార్చి 4వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకువస్తారు. గరిష్ఠ వయోపరిమితిని 46ఏళ్లుగా పేర్కొన్నారు. డీఎస్సీ 2024 ఉద్యోగాల భర్తీని కంప్యూటర్ ఆధారిత రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) కింది‘ఆన్‌లైన్’ లో నిర్వహిస్తారు. తెలంగాణలో 11 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. 1) మహబూబ్‌నగర్, 2) రంగారెడ్డి, 3) హైదరాబాద్, 4) మెదక్, 5) నిజామాబాద్, 6) ఆదిలాబాద్, 7) కరీంనగర్, 8) వరంగల్, 9) ఖమ్మం, 10) నల్గొండ 11) సంగారెడ్డి జిల్లాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.




# వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- చిరంజీవి బ్లడ్ బ్యాంకులో భారీ డొనేషన్ క్యాంప్
- హాజరైన ట్రస్టు సభ్యులు అభిషేక్ చందా, సౌమ్య చందా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

వాసవి ఫౌండేషన్‌గత కొంత కాలంగా రాష్ట్రంలో పలు రకాల సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో బ్లడ్ డొనేషన్‌క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి గ్రూప్‌సభ్యులు ఎంతో మంది స్వచ్ఛందంగా బ్లడ్‌డొనేట్ చేసేందుకు పోటీ పడ్డారు. వాసవి ట్రస్టు సభ్యులు అభిషేక్‌చందా, సౌమ్య చందా క్యాంపెయిన్‌కు విచ్చేసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దానాల్లో కెల్లా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను నిలబెట్టే రక్త దానం ఎంతో ఉత్తమమైనదన్నారు. రక్తదానం.. ఆరిపోయే మనిషి జీవితానికి వెలుగునిస్తుందన్నారు. వాసవి ఫౌండేషన్ ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ అందరికీ సాయమందించడంలో ముందుంటుందన్నారు. ఈ ప్రయత్నం వాసవి ఫౌండేషన్ నిరంతరమైన సేవానిరతికి చిహ్నం అన్నారు. వాసవి ఫౌండేషన్ సమాజంలో విశేష సేవలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

# మేడారం హుండీల్లో నకిలీ కరెన్సీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**




మేడారం మహాజాతర హుండీల లెక్కింపు షురూ అయ్యింది. గురువారం హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో హుండీ లెక్కింపు ప్రారంభం కాగా.. హుండీల్లో విదేశీ కరెన్సీతో పాటు నకిలీ నోట్లు కూడా దర్శనం ఇవ్వడం కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు గాంధీ ఫొటోకు బదులు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ ఫొటో ఉన్న రూ.100 నోట్లను హుండీల్లో సమర్పించారు. దీంతో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది వాటిని చూసి అవాక్కయ్యారు. వెంటనే అక్కడున్న ఎండోమెంట్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. నకిలీ నోట్లను హుండీల్లో వేసిన పలువురు భక్తులు కరెన్సీ నోట్లపై అంబే ద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ వెనక వైపు ప్రింట్ కూడా చేయించారు. దీంతో అధికారులు వాటిని సేకరించి భద్రపరిచారు. ఇలాంటివి ఆరు నోట్లు బయట పడగా..ఇంకా ఎన్ని హుండీల్లో ఇలాంటి నోట్లు బయటపడతాయోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**535 హుండీలు.. 10 రోజుల పాటు లెక్కింపు**

ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మేడారం హుండీ లెక్కింపు జరగగా.. ఈ నాలుగు రోజుల్లోనే దాదాపు కోటిన్నర మంది భక్తులు తరలివచ్చి వనదేవతలను దర్శించుకున్నారు. ఒడిబియ్యంతో పాటు మొక్కుకున్న ప్రకారం ముడుపులు కూడా సమర్పించారు. కాగా మేడారం జాతర నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మొత్తంగా 535 హుండీలను ఏర్పాటు చేశారు. అందులో సమ్మక్క గద్దెల వద్ద 215, సారలమ్మ గద్దెల సమీపంలో 215, పగిడిద్దరాజు గద్దెల వద్ద 26, గోవిందరాజుల గద్దె వద్ద 26, మరో 30 క్లాత్ హుండీలను ఏర్పాటు చేశారు. ఈ మొత్తం 512 హుండీలతో పాటు తిరుగువారం నేపథ్యంలో మరో 23 హుండీలను కూడా సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాటు చేశారు. మొత్తంగా 535 హుండీలు కాగా.. జాతర ముగిసిన అనంతరం గత సోమవారమే 512 హుండీలను హనుమకొండలోని తితిదే కల్యాణ మండపానికి చేర్చారు. తిరుగువారం పూర్తి కాగా.. మిగతా 23 హుండీలను కూడా తీసుకొచ్చారు. ఈ మొత్తం హుండీల లెక్కింపు ప్రక్రియను గురువారం ప్రారంభించారు. దేవాదాయ శాఖ సిబ్బందితో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు, భక్తి మండళ్ల సభ్యులు లెక్కింపు భాగస్వామ్యం అయ్యారు. ఈ 535 హుండీలను 10 రోజుల పాటు లెక్కించనున్నారు.

**పోలీస్ పహారా.. సీసీ కెమెరాల ఏర్పాటు**

మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియను ప్రతి సంవత్సరం లాగానే హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండలంలో ఏర్పాట్లు చేశారు. 24 గంటల పాటు పోలీస్ పహారా ఉండటంతో పాటు సీసీ కెమెరాల నిఘా ఉండేలా జాగ్రత్తలు చేపట్టారు. దీంతో పటిష్ట బందోబస్తు నడుమ గురువారం హుండీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. హుండీల లెక్కింపు ప్రక్రియను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత పర్యవేక్షించారు. మొత్తంగా 350 మంది వరకు సిబ్బంది లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు.

**గత జాతరకు రూ.12 కోట్ల ఆదాయం**

గత మేడారం జాతర 2022 లో ఆ సంవత్సరం 512 హుండీలు ఏర్పాటు చేశారు. ఆయా హుండీల్లో దాదాపు రూ.12 కోట్ల వరకు కానుకలు వచ్చాయి. ఈ సారి గత జాతర కంటే ఎక్కువ మంది భక్తులు తరలిరాగా.. హుండీల సంఖ్య కూడా పెంచారు. దీంతో ఈసారి హుండీల ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలాఉంటే హుండీలో భక్తులు వేసిన ఒడిబియ్యం, కరెన్సీ నోట్లు, కాయిన్స్ వేరు చేసేందుకు ఈసారి మూడు మెషీన్లు కూడా ఏర్పాటు చేశారు. వాటి ద్వారా బియ్యం, నోట్లు, కాయిన్స్ జల్లెడ పడుతూ లెక్కింపు ప్రక్రియను సులువు చేస్తున్నారు. లెక్కింపులో బంగారు, వెండి, ఇతరత్రా కానుకలుకూడా బయటపడే అవకాశం ఉండగా.. పటిష్ఠ బందోబస్తు నడుమ లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తున్నారు. వారం నుంచి పది రోజుల్లోగానే లెక్కింపు మొత్తం పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.



# ఉపకారవేతనం నిధులు విడుదల చేయండి

- అంబేద్కర్ విదేశీ నిధులపై నెటిజన్ ట్వీట్
- స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్
- డిప్యూటీ సీఎంకు రిక్వెస్ట్

**విశాలభారతి,హైదరాబాద్:**

అంబేదర్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఉపకారవేతనం తదుపరి విడుత నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం విదేశాల్లో చదువుకుంటున్న 7 వేల మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన తెలంగాణ విద్యార్థులకు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌లు అందించామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న రవి పెరుపంగ అనే విద్యార్థి.. తాను కాలేజీ ఫీజు చెల్లించేందుకు రెండో విడుత స్కాలర్‌షిప్ ఇంకా విడుదల కాలేదని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన తనకు ఇప్పటికే అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ మంజూరయిందని వెల్లడించారు. అయితే ఇప్పటివరకు సెకండ్ ఇన్‌స్టాలమెంట్ రాలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



# హయత్ నగర్ లో ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**



ఆఫర్లతో వినియోగదారులకు అన్ని రకాల వస్త్రాభరణాలు హోల్‌సేల్ ధరలకే అందించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. పురుషులు, మహిళలు, చిన్నారులు అందరికీ వస్త్రాలు, అందుబాటులో ఉన్నట్లు వివరించింది. షాపింగ్ మాల్‌లో ప్రత్యేకంగా విభిన్న శారీ కలెక్షన్స్ విభాగాలున్నాయని, వినియోగదారుల సౌకర్యార్థం పూర్తి సురక్షితంగా కొనుగోళ్లు నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేశామని చెప్పింది. ఈ షాపింగ్ మాల్‌లో విస్తృతస్థాయిలో వినియోగదారుల భద్రత సీఎంఆర్ షాపింగ్ మాల్‌కు అత్యున్నత ప్రాధాన్యమని పేర్కొంది. ఈ సందర్భంగా సీఎంఆర్ నిర్వాహకులు మాట్లాడుతూ విలాసవంతమైన షాపింగ్ అనుభవాలతో సంప్రదాయ, భవిష్యత్ డిజైనర్ డ్రెస్ మెటీరియల్స్‌ను తమ షాపింగ్‌మాల్‌లో అందుబాటులో ఉంచామన్నారు. 4 దశాబ్దాలుగా అద్భుతమైన కృషి ఫలితంగా స్ఫూర్తిదాయకంగా సీఎంఆర్ వృద్ధి చెందిందని చెప్పారు. అత్యుత్తమ శ్రేణి, వస్త్రశ్రేణి సంస్థగా హోల్ సేల్ ధరలకే వినియోగదారులకు సేవలందిస్తున్నామని తెలిపారు. హయత్‌నగర్‌వాసుల నుంచి వస్తున్న ఆదరణ, విశ్వాసం గుర్తించి వారికి చేరువలో ఓ మాల్ ఉండాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ఈ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. ఎల్లవేళలా వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన సరైందే..

**మొదటిపేజీ తరువాయి**



ఈ నిబంధనను సమర్థించిన సుప్రీంకోర్టు.. ఇందులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేసింది. రాజ్యాంగ ఉల్లంఘన కూడా కాదని తెలిపింది.

రాజస్థాన్‌కు చెందిన రామ్ లాల్ జాట్ గతంలో సైన్యంలో పనిచేసి 2017లో పదవీ విరమణ పొందారు. అనంతరం కానిస్టేబుల్ ఉద్యోగం కోసం 2018లో దరఖాస్తు చేసుకున్నారు. అతనికి ఇద్దరు కంటే ఎక్కువ సంతానం ఉండటంతో అతని దరఖాస్తును అధికారులు తిరస్కరించారు. దీనిపై ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. రాజస్థాన్ హైకోర్టు 2022లోనే అతని పిటిషన్‌ను కొట్టివేసింది. ఇది విధానపరమైన నిర్ణయమని, ఇందులో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

దీనిపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ’ఇద్దరు పిల్లల’ నిబంధనను సమర్థించింది. ‘ఇందులో ఎలాంటి వివక్షా లేదని స్పష్టం చేసింది. కుటుంబ నియంత్రణను ప్రోత్సహించే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ నిబంధన రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదని తెలిపింది. గతంలో కొన్ని రాష్ట్రాల్లో పంచాయతీ ఎన్నికల కోసం ఈ నిబంధన తీసుకురాగా సుప్రీంకోర్టు దానిని ఆమోదించిందని ఈ సందర్భంగా న్యాయస్థానం గుర్తుచేసింది.

# తెలంగాణలో ‘కామ్రేడ్ల’ దారెటు?

**మొదటిపేజీ తరువాయి**

కలిసి భాగస్వామిగా ఉన్నందున ఇక్కడ కలిసిపోటీ చేసే అవకాశం తమకు ఇవ్వాలని మార్కిస్ట్ పార్టీ అంటోంది. ఒక్క స్థానం కేటాయిస్తే మిగిలిన స్థానంలో ఇండియా కూటమి నుంచి బరిలో ఉన్న అభ్యర్థులకు సీపీఎం మద్దతు ఉంటుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

**వేచి చూసే ధోరణిలో సీపీఎం**

భువనగిరి, ఖమ్మం, నల్గొండ స్థానాల్లో సీపీఎం అడుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సీపీఎం పొత్తు కుదరకపోవడంతో ఒంటరిగా పోటీ చేసి సీపీఎం పరాజయం పాలైంది. ఈసారి చివరి నిమిషం వరకు ఎదురు చూసి ఒక్కసీటు కూడా ఇవ్వకపోతే పోటీ చేయాలని సీపీఎం భావిస్తోంది. ఒంటరిగా బరిలో దిగినా ఒక్క స్థానంలోనే పోటీ చేసి మిగిలిన స్థానాల్లో యథావిథిగా ఇండియా కూటమి పార్టీలకు మద్ధతు ఇవ్వాలని నిర్ణయించారు.

**నోరు మెదపని కాంగ్రెస్..**

వామపక్షాలతో లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుపై కాంగ్రెస్ మాత్రం నోరుమెదపడం లేదు. జాతీయ స్థాయిలోనే చర్చలు జరుగుతాయని రాష్ట్ర నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో లోక్ సభ సీట్లకు బాగా డిమాండ్ ఉండడంతో లెఫ్ట్ పార్టీలకు సీట్లు కేటాయించడం కాంగ్రెస్‌కు కష్టతరంగా మారింది. వరంగల్, ఖమ్మం సీట్లలో ఏదైన ఒకటి దక్కొచ్చని కామ్రేడ్లు ఆశలు పెట్టుకున్నారు.



# ఆరుగురు ఎమ్మెల్యేలపై వేటు


- హిమాచల్ ప్రదేశ్ స్పీకర్ సంచలన నిర్ణయం
- క్రాస్ ఓటింగ్ ఎఫెక్ట్
- పిరాయింపులకు పాల్పడటంతో నిర్ణయం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్ తరపున గెలిచి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈ ఎమ్మెల్యేలు తిరుగుబావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మొత్తం 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం రాజ్యసభ ఎన్నికల ఓటింగ్ జరిగిన విషయం తెలిసిందే. హిమాచల్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో ఆ పార్టీ అభ్యర్థికి బీజేపీ అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేయగా భాజపా అభ్యర్థిని విజయం వరించింది. ఈ క్రమంలోనే మంత్రి విక్రమాదిత్య సింగ్ రాజీనామా చేయడం హస్తం పార్టీకి తలపోటుగా మారింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు బీజేపీ ప్రతినిధివర్గం గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసినట్లు సమాచారం. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఆందోళనకు దిగిన 15 మంది బీజేపీ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. ఫిరాయింపుల నిరోధక చట్టం కింద క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై తాజాగా అనర్హత వేటు విధించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# మల్లన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- **శ్రీశైల మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు**
- **మార్చి 1వ తేదీ నుంచి 11 వరకు**
- **సర్వాంగ సుందరంగా శ్రీశైలం**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో రేపటి నుంచి (మార్చి 1వ తేదీ నుంచి) 11 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. మహా శివరాత్రి బ్రహ్మోత్స వాలకు శ్రీశైలం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయం గోపురాలు విద్యుత్ దీపకాంతులతో విరాజిల్లుతోంది. దేవతామూర్తుల విగ్రహాలకు తుది మెరుగులు రూపుదిద్దుకుంటున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చె భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేసేందుకు దేవస్థానం యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. ప్రత్యేక క్యూలైన్లు మంచినీరు, భోజనం వసతి తదితర భారీ ఏర్పాట్ల పనులపై అధికారులు నిమగ్నమయ్యారు. అష్టాదశ శక్తి పీఠం ద్వాదశ జ్యోతిర్లింగం కలసి వెలసిన శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి మార్చి 11 వరకు 11 రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీశైలం ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబయ్యింది. క్షేత్ర పరిధిలో ప్రధాన గోపురాలు విద్యుత్ కాంతులతో మిలమిల మెరిసిపోతుంది. విద్యుత్ కాంతుల నడుమ ఆలయం సర్వాంగసుందరంగ ముస్తాబయింది. 11 రోజులపాటు స్వామి అమ్మవార్లు ప్రతిరోజూ రోజుకోక్క వాహనంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు యాగశాల ప్రవేశంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయ పరిధిలోని దేవతా మూర్తుల విగ్రహాలకు నూతన రంగులతో చూడగానే ముచ్చటగొలుపే విధంగా రూపుదిద్దుతున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు భక్తులు శివస్వాములు భారీగా తరలివస్తున్నారు. శివస్వాములతో క్షేత్రం శివనామస్మరణతో మారుమ్రోగుతుంది. రేపటి నుంచి 11వ తేదివరకు భక్తుల రద్దీ కారణంగా భక్తులందరికి స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు ఆలయంలో స్వామివారి గర్భాలయం స్పర్శ దర్శనాలు తాత్కాలికంగా రద్దు చేశారు. అయితే శివస్వాములు ఇరుముడి ధరించిన శివస్వాములకు మాత్రమే మార్చి ఐదు వరకు స్వామివారి గర్భాలయ స్పర్శ దర్శనానికి అనుమతి ఉంటుందని ఈఓ పెద్దిరాజు తెలిపారు భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా పాదయాత్ర చేస్తూ నల్లమల కొండలు దాటుకుని శ్రీశైలం తరలి వస్తున్నారు. శ్రీశైలం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎంపీగా ఇవే నా చివరి ఎన్నికలు..!

- **అన్నమయ్య జిల్లా వాల్మీకి పురం వైసీపీ కార్యకర్తల సమావేశం**
- **ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ఎంపీ మిథున్ రెడ్డి**
- **ఎమ్మెల్యేగా పోటీ చేస్తానేమో అన్న మిథున్ రెడ్డి**



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అన్నమయ్య జిల్లా వాల్మీకి పురం వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఎంపీ మిథున్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎంపీగా ఇవే తన చివరి ఎన్నికలు కావచ్చని.. వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానేమో అని ఎంపీ మిథున్ రెడ్డి తన మనస్సులోని మాటను తెలిపారు. ఈ సారి రాజంపేట ఎంపీగా గెలుస్తాను, నెక్స్ట్ వచ్చే ఎన్నికలలో ఎంపీగా నిలబడతానో లేదోనని ఆయన తన మనస్సులోని సందేహాన్ని బయటపెట్టారు. రాజంపేట పార్లమెంట్ లో అభివృద్ధికి కృషి చేస్తానని వాల్మీకిపురం ప్రజలకు హామీ ఇచ్చారు. కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారీ మెజార్టీ తో గెలిపించాలని మిథున్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా.. ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలకు ముందే రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటికే సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి ఎంట్రీ ఇచ్చిన సీఎం జగన్ మరో కీలక అంశంపై ఫోకస్ పెట్టారు. ఒకవైపు టీడీపీజనసేన ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదలైనప్పటి నుంచి ఏపీలో రాజకీయ వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. తాడేపల్లిలో వైసీపీ మేనిఫెస్టోపై సీఎం జగన్ పార్టీ సీనియర్ నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 8 జాబితాల్లో నియోజకవర్గ ఇంచార్జులను ప్రకటించి ముందుకు వెళ్తున్న వైసీపీ మేనిఫెస్టోపై దృష్టిసారించింది. గతంలో ప్రకటించి అమలు చేసిన నవరత్నాలతో పాటు, కొత్త పథకాలు, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీని మేనిఫెస్టోలో పెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై సీనియర్ నేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకోనున్నారు. అంతేకాకుండా ఈసారి మహిళల కోసం మరిన్ని కొత్త పథకాలు అమలుపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. దీనిపై కూడా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.



# ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు అరెస్ట్

- **శరత్‌ను అరెస్ట్ చేసిన కృష్ణా జిల్లా మాచవరం పోలీసులు**
- **జీఎస్టీ ఎగవేశారని అభియోగం**
- **ఆవేక్సా కార్పొరేషన్ అనే కంపెనీ నిర్వహిస్తున్న శరత్**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఎన్నికలకు ముందు ఏపీలో రాజకీయాలు మారుతున్నాయి. తాజాగా టీడీపీ కీలక నాయకుడు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఇటీవలే చంద్రబాబు ప్రకటించిన జాబితాలో చిలుకలూరి పేట నుంచి పుల్లారావు టిక్కెట్ దక్కించుకున్నారు. తాజాగా ఆయన కుమారుడు శరత్‌ను కృష్ణా జిల్లా మాచవరం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన జీఎస్టీ ఎగవేశారని అభియోగం నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్‌కు చెందిన 'ఆవేక్సా కార్పొరేషన్' అనే కంపెనీ ఉంది.

జీఎస్టీ ఎగవేశారన్న ఆరోపణలతో ఆయనపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. అతనిపై జిఎస్టీ అధికారులు పిర్యాదు చేయడంతో కొన్నాళ్లుగా విచారణ జరిపిన పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. అయితే.. ఈ అరెస్టు ఘటన వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య మరింత రాజకీయ దుమారాన్ని రేపింది. ఎన్నికలు వస్తున్న సమయంలో పోలీసులతో కుమ్మక్కై అధికార పార్టీ నేతలు కావాలనే టీడీపీ నేతలను అరెస్ట్ చేయిస్తున్నారని టీడీపీ సీనియర్లు ఆరోపించారు. శరత్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చిలకలూరి పేటలో ఓడిపోతామనే కారణంగా.. ఇక్కడి టీడీపీ అభ్యర్థి పత్తిపాటి పుల్లారావును మానసిక క్షోభకు గురి చేసేందుకే అధికార పార్టీ నాయకులు పన్నాగాలు పన్నుతున్నారని పుల్లారావు వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రత్తిపాటిని ఢీకొట్ట లేకనే ఇలాంటి కుట్రలకు తెర తీస్తున్నారని మండిపడ్డారు. 2014లో చిలకలూరి పేట నుంచి విజయం దక్కించుకున్న పుల్లారావు.. చంద్రబాబు మంత్రిమండలిలో ఫుడ్ అండ్ సివిల్ సప్లైయ్స్, కన్జూమర్ వ్యవహారాలు, ధరల నియంత్రణ శాఖల మంత్రిగా పని చేశాడు . పదేళ్లపాటు గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. ఈ క్రమంలోనే ఆయన కుమారుడు శరత్ కంపెనీని ప్రారంభించారు.

# గెలుపే లక్ష్యంగా వేగం పెంచిన సీఎం జగన్

- **మేనిఫెస్టో పై సీఎం జగన్ కీలక సమావేశం**
- **పాల్గొన్న సీనియర్ నాయకులు**
- **రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేసే ఆలోచన**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**



సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలకు ముందే రాజకీయం రసవతరంగా మారింది. ఫిబ్రవరి 29 గురువారం మధ్యాహ్నం 3గంటలకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మేనిఫెస్టో పై సీఎం జగన్ కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి ఎంట్రీ ఇచ్చిన సీఎం జగన్ మరో కీలక అంశంపై ఫోకస్ పెట్టారు. ఒకవైపు టీడీపీజనసేన ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదలైనప్పటి నుంచి ఏపీలో రాజకీయ వాతావరణంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. పైగా ఈరోజు తాడేపల్లిలో వైసీపీ మ్యానిఫెస్టోపై సీఎం జగన్ పార్టీ సీనియర్ నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే 8 జాబితాల్లో నియోజకవర్గ ఇంచార్జులను ప్రకటించి ముందుకు వెళ్తున్న వైసీపీ మ్యానిఫెస్టోపై దృష్టిపెట్టింది. గతంలో ప్రకటించి అమలు చేసిన నవరత్నాలుతో పాటు, కొత్త పథకాలు, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీని మేనిఫెస్టో పెట్టె ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై సీనియర్ నేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకోనున్నారు. అంతేకాకుండా ఈసారి మహిళల కోసం మరిన్ని కొత్త పథకాలు అమలుపై దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. దీనిపై కూడా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. వైనాట్ 175 అని భారీ లక్ష్యంతో అభ్యర్థులను ప్రకటిస్తూ ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్ ఈసారి రాజకీయ వ్యూహాలకు పదును పెంచారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే మేనిఫెస్టో ప్రకటించాలని సీఎం జగన్ భావిస్తున్నారు. గతపాలనలో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసిన సీఎం జగన్ ఈసారి కూడా దానిని అధారంగా చేసుకునే అర్హులకు మరింత లబ్ధి చేకూర్చాలనే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీ సూపర్ సిక్స్ అంటూ కొన్ని పథకాలను ప్రకటించింది. వీటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మాజీ మంత్రి లోకేష్ మొన్న జరిగిన బహిరంగ సభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలోనే సూపర్ సిక్స్ కు ధీటుగా తమ మ్యానిఫెస్టోను రూపొందించాలనే ఆలోచనతో సీఎం జగన్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఎలాంటి పథకాలు అందించనున్నారు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# వాలంటీర్లకు గుడ్‌న్యూస్

- **అకౌంట్‌లలో డబ్బులు జమ**
- **వాలంటీర్లకు వందనం కార్యక్రమం**
- **రూ.392.05 కోట్ల నగదు పురస్కారాలు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** శుభవార్త చెప్పింది. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అవార్డుల పంపిణీ పూర్తి చేసింది. 10 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించారు.. అయితే ఈ అవార్డులకు ఎంపిక చేసిన వారికి డబ్బులు అకౌంట్ లలో జమ చేయలేదని విమర్శలు వచ్చాయి. దీంతో ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.. ఎంపిక చేసిన వాలంటీర్ల ఖాతాల్లో సేవా వజ్ర కింద రూ.45 వేలు, సేవా మిత్ర కింద రూ.30 వేలు, సేవా రత్న కింద రూ.15 వేల నగదు బహుమతులను జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. జగన్ సర్కార్ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న సేవా వజ్ర అవార్డుల ప్రదానం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా, ఫిరంగిపురంలో ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గాలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాలంటీర్ల సేవలు చిరకాలం కొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ, ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచింది ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా 2,55,464 మందికి మొత్తంగా రూ.392.05 కోట్ల నగదు పురస్కారాలు. దీంతో పాటు, వైఎస్సార్ పెన్షన్ కానుక, ఆసరా తదితర పథకాల లబ్దిదారుల మనోభావాలను అత్యుత్తమంగా సేకరించి, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎంపిక చేయబడిన 997 మంది వాలంటీర్లకు ప్రత్యేకంగా నగదు బహుమతులు.. ఒక్కో వాలంటీర్ కు మండల, పట్టణ, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో రూ. 15 వేలు, నియోజకవర్గ స్థాయిలో రూ.20 వేలు, జిల్లా స్థాయిలో రూ. 25 వేల చొప్పున మొత్తం రూ. 1.61 కోట్ల నగదు బహుమతుల ప్రదానం చేశారు.

# పవన్ కళ్యాణ్‌కు ముద్రగడ లేఖ

- **రెండుసార్లు వస్తానని చెప్పి రాలేదన్నారు**
- **రావడానికి పర్మిషన్లు తీసుకోవాలని సెటైర్లు**
- **ఎన్నో చోట్ల పర్మిషన్లు తీసుకోవాలి**



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. రెండు పర్యాయాలు కిర్లంపూడి వస్తానని పవన్ కబురు పంపారని.. ఎలాంటి కోరికలు లేకుండా కలుస్తానని చెప్పానన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ఆశించి పవన్‌తో కలిసి సేవ చేయాలనుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ లేఖలో పలు అంశాలను ముద్రగడ పద్మనాభం ప్రస్తావించారు. మిత్రులు పవన్ కళ్యాణ్ గారు.. 2019 ఎన్నికల ముందు కవాతు సందర్భంగా కిర్లంపూడి వస్తానని కబురు పంపారు. అయోధ్య వెళ్లొచ్చిన తర్వాత కిర్లంపూడి వస్తానని మరోకసారి కబురు పంపించారు. ఎటువంటి కోరికలు లేకుండా మీతో కలుస్తానని చెప్పాను. అన్ని వర్గాలకు న్యాయం జరగడం కోసం పార్టీని ముందుకు తీసుకువెళ్లడానికి నా వంతు కృషి చేయాలని, ఎటువంటి ఫలితం ఆశించని సేవ మీతో చేయించాలని అనుకున్నాను. మన ఇద్దరి కలయిక జరగాలని యావత్ జాతి చాలా బలంగా కోరుకున్నారు, వారి అందరి కోరిక మేరకు నా గతం, నా బాధలు, అవమానాలు, ఆశయాలు, కోరికలు అన్ని మరచి మీతో ప్రయాణం చేయడానికి సిద్దపడ్డాను. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వరవడి తీసుకురావాలని చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించాను. మీరు అదే ఆలోచనలో ఉన్నారని నమ్మానండి, కాని దురదృష్టవశాత్తు నాకు మీరు ఆ అవకాశం ఇవ్వలేదు' అన్నారు. గౌరవ చంద్రబాబునాయుడు గారు జైలులో ఉన్నప్పుడు మొత్తం టీడీపీ కేడర్ బయటకు రావడానికి భయపడి ఇంచుమించుగా ఇళ్లకే పరిమితం అయిపోయారండి. అటువంటి కష్టకాలంలో తమరు జైలుకి వెళ్లి వారికి భరోసా ఇవ్వడమన్నది సామాన్యమైన విషయం కాదండి, చరిత్ర తిరగరాసినట్టు అయ్యిందండి. వారి పరపతి విపరీతంగా పెరగడానికి ఎవరు ఎన్ని చెప్పినా మీరే కారకులని బల్లగుద్ది చెప్పగలనండి. గౌరవ ప్రజలు ఇంచుమించుగా అందరూ మిమ్ములను ఉన్నత స్థానంలో చూడాలని తహతహలాడానండి. పవర్ షేరింగు కోసం ప్రయత్నం చేసి అసెంబ్లీ సీట్లు 80, రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ముందుగా మిమ్మల్ని చేయమని కోరి ఉండాలండి, ఆ సాహసం మీరు చేయలేకపోవడం చాలా బాధాకరమండి 'అని లేఖలో రాశారు.

# షర్మిలను ఎవరైనా పట్టించుకుంటారా ?

- **తిరుపతిలో కాంగ్రెస్ సభ**
- **ప్రత్యేకహోదా నినాదంతో సభ**
- **ఈ సభ వల్ల ఏటువంటి ఉపయోగం లేదంటున్న విశ్లేషకులు**



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల చాలా హడావుడి చేస్తున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేస్తున్నాయి కదా అందుకనే తన ఓవర యాక్షన్ను పెంచేస్తున్నారు. ఇపుడు విషయం ఏమిటంటే మార్చి 1వ తేదీన తిరుపతిలో ప్రత్యేకహోదాపై పెద్ద సభ నిర్వహించబోతున్నారు. నిజానికి ప్రత్యేకహోదా డిమాండ్ అన్నది బాగా పాతపడిపోయింది. 2014లో జరిగిన విభజన చట్టంతో ఏపీకి హక్కుగా రావల్సిన ప్రత్యేకహోదాను నరేంద్రమోడీ ప్రభుత్వం తుంగలో తొక్కేసింది. వివిధ కారణాలతో చంద్రబాబునాయుడు, జగన్మోహన్ రెడ్డి కూడా మోడీని నిలదీయలేని, ఎదిరించే స్థితిలో లేకపోవటంతో హోదా డిమాండు అటకెక్కేసింది. గడచిన పదేళ్ళుగా అన్నీ విషయాలను గమనిస్తున్న జనాలకు బాగా తెలుసు. ఏపీకి ప్రత్యేకహోదా రావాలంటే ఒకటే మార్గముంది. అదేమిటంటే కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వం ఏపీ ఎంపీల మద్దతు ఆధారపడాల్సిరావటం. ఏపీ ఎంపీల మద్దతు లేకుండా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడే పరిస్థితి సాధ్యం కాదన్నపుడు మాత్రమే ప్రత్యేకహోదా హామీ తీసుకుని మద్దతివ్వటం. ప్రభుత్వం ఏర్పడగానే ప్రత్యేకహోదా ఇవ్వకపోతే ఏపీ ఎంపీలు మద్దతు ఉపసంహరించుకుంటారన్న భయం ఉన్నపుడే ఏపీకి ప్రత్యేకహోదా వస్తుంది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఏపీ ఎంపీల మద్దతు అవసరంలేదన్నపుడు ప్రత్యేకహోదా రాదుగాక రాదు. ప్రతి ఒక్కళ్ళకు తెలిసిన ఈ విషయం షర్మిలకు తెలీకుండా ఉండదు. తెలిసి కూడా ప్రత్యేకహోదా డిమాండ్ తో తిరుపతిలో సభ పేరుతో హడావుడి చేస్తున్నారంటే ఓవర్ యాక్షన్ అనే అనాలి. ఎన్నికల్లో లబ్దికోసం తప్ప మరోటికాదని తెలిసిపోతోంది. కాకపోతే ఎలాంటి ఉపయోగం ఉండని సబ్జెక్టు పట్టకుని షర్మిల ఆయాసపడుతున్నారన్నదే పాయింట్. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేకహోదా ఇస్తామని రాహూల్ గాంధి మాటను షర్మిల పదేపదే చెబుతున్నారు. అసలు రాష్ట్రాన్ని అడ్డుగోలుగా విభజించిందే కాంగ్రెస్ పార్టీ. అందుకనే కాంగ్రెస్ అంటేనే జనాలు మండిపోతున్నారు. అలాంటి పార్టీకి అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకుని ప్రత్యేకహోదా సాధిస్తామని షర్మిల హామీలిస్తే, హడావుడి చేస్తే జనాలు పట్టించుకుంటారా ? ఏదో పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నారు కాబట్టి షర్మిల తన ప్రయత్నాలు తాను చేస్తున్నారంతే. వాస్తవం ఏమిటో, జరగబోయేది ఏమిటో అందరితో పాటు షర్మిలకు కూడా బాగా తెలుసు.



# కురుక్షేత్రాన్ని పోలిన సెటప్‌తో ఎన్నికల ప్రచారం

- **శ్రీకృష్ణుడుగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**
- **నెమలికల్లులో పర్యటన**
- **రానున్న ఎన్నికలను కురుక్షేత్రంతో పోల్చిన సీఎం జగన్**

ఆంధ్రప్రదేశ్, విశాలభారతి: వచ్చే ఎన్నికలను ఇరు పక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇరు వర్గాలు వచ్చే ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంతో పోలుస్తున్నాయి. రానున్న ఎన్నికల యుద్ధంలో పాండవులైన తమదే విజయమని ఇప్పటికే సిఎం జగన్ ప్రకటించారు. ప్రతిపక్షాలన్నీ కలసి కౌరవుల్లా యుద్ధానికి వస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తమదే విజయం అంటూ సీఎం జగన్ శంఖారావం పూరించారు. ఇప్పుడు జిల్లాల స్థాయిలో కూడా నేతలు అదే బాటలో పయనిస్తున్నారు. పల్నాడు జిల్లాలోని నర్సరావుపేట ఎంపి అభ్యర్థిగా నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను ప్రకటించారు. దీంతో ఆయన నెల్లూరు నుండి పల్నాడు వచ్చారు. నర్సరావుపేట పార్లమెంట్ సెగ్మెంట్‌లోని అన్ని నియోజకర్గాల్లో పర్యటిస్తున్నారు. ఈ లోక్‌సభ స్థానంలో యాదవ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉన్నారు. దీంతో ఆయన విజయం సాధిస్తారన్న భావనతో నెల్లూరు నుండి ఆయన్ను నర్సరావుపేట పంపడం జరిగింది. అయితే అనిల్ కుమార్ యాదవ్ మాకు శ్రీ కృష్ణుడి వంటి వాడని ఇప్పటికే నేతలు చెబుతూ వస్తున్నారు. ఏడుగురు ఎమ్మెల్యేలను కలిసికట్టుగా విజయంవైపు అనిల్ తీసుకెళ్లాలని అంటున్నారు. ఇందులో భాగంగానే ఈ రోజు అమరావతి మండలం నెమలికల్లులో ఆయన పర్యటనలో ఆసక్తికరం పరిణామం చోటు చేసుకుంది. గ్రామస్థులు ఆయన్ను గుర్రపు రథంపై ఊరేగించారు. అంటే ఆయన సారధ్యం వహిస్తుండగా ఎమ్మెల్యే నంబూరు శంకర్ రావు రథంలో ప్రయాణించారు. వచ్చే ఎన్నికల్లో యాదవుడైన అనిల్ కుమారే తమ రథసారధి అంటూ ఎమ్మెల్యేతో పాటు స్థానికులు నినాదాలు చేశారు. ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ గుర్రపు రథాన్ని స్వారీ చేసుకుంటూ గ్రామంలో పర్యటించారు. అనంతరం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వచ్చే ఎన్నికల్లో అభిమానులు అనిల్ కుమార్ యాదవ్ నాయకత్వంపై బోలేడు ఆశలు పెట్టుకున్నారు. ఆయన కూడా తన మనస్థత్వానికి నచ్చే ప్రాంతానికే జగన్ పంపించాడంటూ పలు సందర్భాల్లో చెప్పారు. ఇప్పుడు అనిల్ కుమార్ అభిమానులు, వైసిపి కార్యకర్తలు కూడా కురు క్షేత్రంలో శ్రీ కృష్ణుడి రథ సారధ్యంలాగే అనిల్ యాదవ్ నాయకత్వంలో పార్లమెంట్‌తో పాటు అన్ని అసెంబ్లీ స్థానాలో విజయం సాధిస్తామంటున్నారు. అనిల్ సారధ్యం విజయతీరాలకు చేరుస్తుందో లేదో తెలియాలంటే మరో రెండు నెలల సమయం ఆగాల్సిందే.



# పవన్ రాజకీయాలకు పనికిరాడు

- **అంబటి సంచలన వ్యాఖ్యలు**
- **తాడేపల్లిలో జరిగింది టీడీపీ-జనసేన ఒప్పంద సభ**
- **జనసేన కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకున్నారు**

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనసేన - టీడీపీ ఒప్పందం అయిన తర్వాత జరిగిన మొదటి ఉమ్మడి సభ తాడేపల్లిగూడెం జెండా సభ అని.. తాడేపల్లిగూడెం సభతో అసలు ఏం సందేశం ఇచ్చారని.. జెండా సభకు జనాలు రాకపోవటంతో ఆలస్యంగా మొదలుపెట్టారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. సభకు సాయంత్రం 6:00 వరకు జనం రాలేదన్నారు. బాలకృష్ణ చంద్రబాబు పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ అని పొగిడారే తప్ప.. జనసేన కార్యకర్తలు ఎదురుచూసినట్లు పవర్ షేరింగ్ గురించి మాత్రం మాట్లాడలేదన్నారు. జనసేన కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకున్నట్టు చంద్రబాబు మాట్లాడారని ఆయన వ్యాఖ్యానించారు. పొత్తు నాకోసం కాదు ప్రజల కోసం అన్నట్టు చంద్రబాబు మాట్లాడారని.. అధికారం తనకు తప్ప మిగిలిన వారికి షేర్ చేయనన్న అంశం చంద్రబాబు తన బాడి లాంగ్వేజ్‌లోనే వివరించారన్నారు. అగ్నికి వాయువు తోడైందని చంద్రబాబు చెప్పారంటే.. రాష్ట్రం నాశనమైనట్టు అర్థమన్నారు. అసలు పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికి వస్తాడా అంటూ అంబటి పేర్కొన్నారు. మాట తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. “పవన్ రాజకీయాలకు పనికొచ్చే మనిషి కాదు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. పవన్‌ను నమ్ముకున్న అమాయకుల పరిస్థితి ఏంటి..? పవన్‌ను నమ్ముకుంటే కుక్క తోకపట్టుకుని గోదావరి ఈదినట్టే..” అని అంబటి రాంబాబు అన్నారు. ఎవరు రాసిన డైలాగులు పవన్ కళ్యాణ్ మాట్లాడాడో ఎవరికి అర్థం కావటం లేదు... కనీసం జనసేన కార్యకర్తలకు కూడా అర్థం కావటం లేదన్నారు. అధ్వానంగా ఉన్న పార్టీకి 24 సీట్లు ఇవ్వటమే గొప్ప అన్నట్టు పవన్ కళ్యాణ్ మాట్లాడాడన్నారు. సీఎం జగన్‌ను తొక్కేస్తానంటూ పిచ్చి మాటలు మాట్లాడాడని... లేకుంటే తన పేరు పవన్ కల్యాణే కాదని అన్నాడని అంబటి రాంబాబు అన్నారు. అవును.. ఆయన పేరు పవన్ కళ్యాణ్ కాదన్నారు. జగన్‌ను అధఃపాతాళానికి తొక్కాలంటే.. పవన్‌ను పుట్టించిన వాళ్లు రావాలన్నారు. ఏది అనుకున్నాడో దాని గురించి నిలబడే నాయకుడు వైఎస్ జగన్ అని... అలాంటిది సీఎం జగన్ గురించి మాట్లాడే నైతిక హక్కు పవన్‌కు లేదన్నారు. జనసైనికులను అడిగితే పవన్ గొప్పో.. జగన్ గొప్పో చెబుతారన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ..” పవన్ కళ్యాణ్ నాలుగో పెళ్ళాం నాదెండ్ల మనోహరే. చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్‌కు మొగుడు జగన్మోహన్ రెడ్డి. పిల్లిని సంకన పెట్టుకుని వెళ్లకూడదనే లోకేష్‌ను సభకు రానివ్వలేదు. చంద్రబాబు అన్ని తెలిసినవాడు కావడం వల్లే లోకేష్‌ను సభకు వద్దన్నారు. లోకేష్ టీడీపీకి శకునం. లోకేష్ వచ్చిన తర్వాతే టీడీపీ ఫ్లాఫ్ అయిపోయింది.” అని మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్

శుక్రవారం, 01.03.2024
హైదరాబాద్

# అప్పుడు వారే ఇప్పుడు వారే...

**పెట్రేగిపోతున్న ఇసుక మాఫియా**



**కల్వకుర్తి, విశాల భారతి:** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇసుక మాఫియా పెట్రేగిపోతోంది. పకృతి సిద్ధంగా లభిస్తున్న ఇసుకను కొరత సృష్టించి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారు ఓ ముగ్గురు. కల్వకుర్తి మండల పరిధిలోని పోతరెడ్డిపల్లి దుందుభి వాగు నుంచి 65 ట్రాక్టర్లతో ఇసుకను ఊరి బయట డంపింగ్ చేసి అక్కడ నుండి హిటాచి ద్వారా టిప్పర్లలో నింపి కల్వకుర్తిలో అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అక్రమ మార్గంలో ఇసుక దందా చేసి కోట్లు గడించిన నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వారే అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారు. పార్టీలు, ప్రభుత్వాలు మారిన ఎమ్మెల్యేలు మారిన అక్రమార్కులు మాత్రం వారే. అభివృద్ధి పనుల కోసం ఇసుక సేకరించడం మంచిదే అయినప్పటికీ అభివృద్ధి పనుల పేరు చెప్పి అవే బిల్లులనే చూయించి ప్రైవేట్ వ్యక్తులకు అధిక ధరకు ఇసుక విక్రయించి భారీగా డబ్బు దండుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తక్కువ ధరకు ప్రజలకు ఇసుక లభించేలా సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా చర్చించి నిర్ణయం తీసుకునే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఎమ్మెల్యేలంతా అనిరుద్ రెడ్డి దారిలో పయనించే ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నించాలని ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.



## ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాల్లో గెలిపించాలి

- బిఆర్ఎస్ నేతలు కల్లు తాగిన కోతులు. ఎస్.యాదగిరి
- సీఎం ,డిప్యూటీ సీఎం లకు పాలాభిషేకం
- ఎస్.యాదగిరి

**సికింద్రాబాద్, విశాలభారతి:** బి ఆర్ ఎస్ నేతలు కల్లు తాగిన కోతులు అని కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.యాదగిరి అన్నారు. 500 గ్యాస్,మరియు 200 యూనిట్స్ విద్యుత్ కు జీరో బిల్ ప్రకటించిన సందర్భంగా బుధవారం అడ్డగుట్ట బస్టాండ్ లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఫోటోలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిపేస్టో లో ప్రకటించిన 6 గ్యారెంటీ లు కచ్చితంగా అమలు చేస్తున్న ప్రజల ఆదరాభిమానాలు పొందున్న వేళా బి ఆర్ ఎస్ జీర్ణించుకోలేక పోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని యాదగిరి పిలుపునిచ్చారు. జోడు మోసగాళ్ళు అయిన బి ఆర్ ఎస్ ,బీజేపీ కి తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు.కార్యక్రమంలో జి.యల్లమ్మ, సునీత,లలిత, బి.లక్ష్మీ, కమల, అరుణ, అర్జున్, ఈ. యాదగిరి, సాలమ్మ, రాణి,చిలకమ్మ,పి. యాదగిరి పాల్గొన్నారు.



## మానవత్వాన్ని ప్రబోధించిన ఆధ్యాత్మికవేత్త సంత్ సేవలాల్

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి

**సికింద్రాబాద్, విశాలభారతి:** మానవత్వాన్ని ప్రబోధించిన ఆధ్యాత్మికవేత్త సంత్ సేవలాల్ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. గురువారంఐక్య మాదిగ హక్కుల సదన సమతి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు నానాపురం శివరాజ్ మాదిగ నివాసంలో కాశీ నుంచి వచ్చిన గురు సంత్ సత్పాల్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకొని సంతు రవి గురు మహారాజు ఆలయం గురించి తెలంగాణ రాష్ట్రంలో 50 ఎకరాల స్థలం 100 కోట్ల రూపాయలతో కాశీలో ఉన్నటువంటి స్వర్ణ దేవాలయంలాగా నిర్మించినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గవర్నమెంట్ అధికారికంగా సంతు గురు రవిదాస్ మహారాజ్ జయంతిని జరపాలని గవర్నమెంట్ సెలవు ప్రకటించాలని ఆయన కోరారు.కులాలు లేవు, మతాలు లేవని బోధించి భక్తి ఉద్యమాల్లో తనదైన మార్కు వేశారన్నారు. దళితుల కుటుంబాల్లో ఆయన జననం దళిత జాతికే గర్వకారణం అన్నారు.ఆయన ఆలోచన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు.ఆయన మార్గం అనుసరణీయం అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు హెచ్ఆర్ మోహన్ తెలంగాణ తాత్కాలిక చైర్మన్ పుష్పలీల దళిత సంఘాలు కాంగ్రెస్ నాయకులు వైయస్సార్సీపి నాయకులు నానాపురం జయరాజ్ మాదిగ, చింతల బాబురావు, నర్సింగ్ రావు, బిక్షపతి, ప్రమోద్ మహారాజ్, దక్షిణాది రాష్ట్రాల ప్రచారకర్త జి సాయి కుమార్, నానాపురంరాజ్ కుమార్ పాల్గొన్నారు.

## తక్షణమే కొత్త రేషన్ కార్డులు అందించాలి

- బీఎస్పీ పార్టీ నియోజకవర్గ- అధ్యక్షులు జిలకర రామస్వామి



**గరిడేపల్లి, విశాలభారతి :** మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి సూచన చేశారు.నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలుకు రేషన్ కార్డు ఉంటేనే అర్హులనీ ఒకపక్క ప్రకటిస్తూ నూతనంగా రేషన్ కార్డు ఇవ్వడంలో జాప్యం చేయడం తగదని, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వకపోవడం వలన గత పది ఏళ్లలో కొత్త రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వ అందిస్తున్న ఆరు గ్యారంటీలకు అనర్హులుగా నిస్సాహాయ స్థితిలో ఉన్నారని, నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అట్టడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు అగ్రవర్ణలోని నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే తక్షణమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని లేదా రేషన్ కార్డు తప్పనిసరి అనే ఆలోచన తీసేస్తే అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని, లేకపోతే ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అధికారం వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలకు ప్రయత్నం చేయడం అభినందనీయమే అయినా రేషన్ కార్డ్ ప్రతిపాదికన లబ్ధిదారులకు ఎంపిక చేయడం తగదని ఆయన హితవు పలికారు.



## వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

- నెమ్మాది వెంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేట, విశాలభారతి:** మహిళా టైలర్స్ వర్కర్స్ కు ప్రభుత్వం పది లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నాడు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహిళా టైలర్ కార్మికులకు యూనియన్ రిజిస్ట్రేషన్ చేసిన సంధర్బంగా జరిగిన సమావేశం లో నెమ్మాది ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సంధర్బంగా నెమ్మాది మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలో మహిళల కృషి ఎనలేనిదని అయన కొనియాడారు. పేద మధ్యతరగతి కుటుంబాల స్త్రీలు అన్నీ రంగాలలో రాణిస్తూ కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్నారని, అలాంటి స్త్రీలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లు ఇచ్చి ప్రభుత్వ పాఠశాల, రెసిడెన్షియల్ స్కూల్లో, కాలేజీలలో విద్యార్థిని, విద్యార్థుల యూనిపామ్స్ కుట్టే బాధ్యత మహిళ టైలరింగ్ వర్కర్స్ కు ఇవ్వాలని అన్నారు. దీంతో మహిళలు ఆర్థికంగా నిలబడటానికి ఆసరాగా ఉంటుందని ఆయన తెలిపారు.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మి మాట్లాడుతూ గత టి ఆర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు, రైతు బంధు పెట్టిందని ఈ కాంగ్రెస్స్ ప్రభుత్వం కూడ గత ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ శ్రామిక మహిళా పేరుతో పది లక్షల రూపాయలతో శ్రామిక మహిళా బంధును పెట్టి ఆదుకోవాలని వారు కోరారు. సమావేశానికి ములకలపల్లి ఉషా అధ్యక్షత వహించగా సరితా, కవితా, రజియా, మంగ, లక్ష్మి, అరుణ, రోహిణి, అరుణ శ్రీ, మాధవి, అమీనా తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**కార్పొరేటర్ భూక్య సుమన్**

**బోడుప్పల్, విశాలభారతి :** బోడుప్పల్ నగరపాలక సంస్థ బడ్జెట్, & సాధారణ సమావేశంలో 21 డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ డివిజన్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరారు. పలు కాలనీల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు, వాటర్ పైప్లైన్లు, పార్కుల అభివృద్ధి, చిల్డ్రన్ పార్కులు, ఓపెన్ జిమ్ ల ఏర్పాట్లు చేయాలని అన్నారు. మిగిలిన నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాలా పరివాహక డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి కౌన్సిల్లో మాట్లాడారు, అదేవిధంగా బోడుప్పల్ నుండి చిల్కానగర్ వరకు గల మెయిన్ రోడ్డు ను విస్తరిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని, కల్వర్టు పనులను పూర్తి చేయాలని, సాయిభవన్ నగర్ నుండి అయ్యప్ప స్వామి గుడి వరకు గల బీటీ రోడ్డును పునర్ నిర్మించాలని, రాజశేఖర్ కాలనీ నుండి బాలాజీ హిల్స్ వరకు గల బీటీ రోడ్లోని ప్యాచ్ వర్క్లు పూర్తి చేయాలని కోరారు. పైన లేవనెత్తిన అంశాలన్నిటికి మేయర్ , కమిషనర్ , కౌన్సిల్ సభ్యులు, సానుకూలంగా స్పందించి ఆమోదించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు.



## రామచంద్ర స్వామి వార్షిక మహోత్సవ కరపత్ర ఆవిష్కరణ

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రాల్లోని శ్రీ సీతా రామచంద్ర దేవాలయంలో జరుగు వాచికం మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు మున్సిపల్ చైర్మన్ వెంకట్ రాజు గారి చేతుల మీద కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. స్థానిక వ్యాపారవేత్త ఉప్పల కృష్ణ గుప్తా గత 50 సంవత్సరాలుగా శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించి నిర్వహిస్తున్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.



## పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

**చిట్యాల, విశాలభారతి:** విద్యార్థులు పట్టుదలతో చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య అన్నారు. పిఆర్ఆర్ ఫౌండేషన్, సిపిఐ గ్రామ శాఖ అధ్వర్యంలో చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో జెడ్పీ హైస్కూల్ లో ఎస్. ఎస్. సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల నుండి అనుభవ్యలైన ఉపాధ్యాయు లచే రూపొందించిన స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు తమ చదువులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ అధ్యయనం చేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం అంజిరెడ్డి సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బోడిగే సైదులు,మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామ కార్యదర్శి కేతరాజు అంజయ్య,సీనియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య, సీమ అంజయ్య తదితరులు ఉన్నారు.



## హరిత హరం విజయవంతం చేయాలి

**డిఆర్డీఓ సాంబశివరావు**

**విశాలభారతి, కీసర:** కీసర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా తెలంగాణకు హరిత హారం 2024025 సంవత్సరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అమలు చేయడం కొరకు పంచాయితీ కార్యదర్శిల కు,సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డీఓ సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు అన్నీ గ్రామాలలో ప్రతి గ్రామం నుంచి 50 మంది కూలీలు పనులకు హాజరు అయ్యేలా చూడాలని పంచాయితీ కార్యదర్శిలకు,ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు. నర్సరీలో ఉన్న మొక్కలను సంరక్షించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. కొన్ని గ్రామ పంచాయితీలో ఉన్న నర్సరీలో మొక్కలకు నీళ్ళు సరిగ్గా అందడం లేదని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ, పి గ్యామా నాయక్,ఎంపిఓ వినూత్న రెడ్డి,ఎపిఓ అర్పిత,మండలంలోని పంచాయితీ కార్యదర్శులు,టి ఎ జైపాల్ తదితరులు పాల్గొన్నారు



## ప్రతి విద్యార్థి ఇష్టంగా చదివాలి

- సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కమిటీ

**దేవరుప్పుల విశాలభారతి:** చిన్నమడూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సేవలాల్ మహారాజ్ జయంతోత్సవాల సందర్భంగా పరికి సామాగ్రి అందజేశారు .ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు కమల అధ్యక్షత వహించగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్,సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శులు లావుడియా అనిల్ చౌహాన్ గూగుల్ శ్రీనివాస్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ అనంతపురం జిల్లా గుత్తి మండలం,రాంజీ నాయక్ తండాలో భీమా నాయక్ ధార్మిని భాయ్ దంపతులకు 1739లో ఫిబ్రవరి 15న జన్మించారని,ఆయన ఆశీస్సులతోటి విద్యార్థులకు పరికిస్తామామాద్రి అందజేస్తున్నామని, ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉజ్వలమైన భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతి విద్యార్థి తల్లి తండ్రి తమ తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునేందుకు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ధరావత్ ప్రకాష్ నాయక్, మహేందర్ రాజు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామనర్సయ్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి**: సీతారాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కందుల భాస్కర్గీతల కుమారుడు కందుల సతీష్శ్రీహిత రిసెప్షన్ మండలకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో జరుగగా ఆ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారితో పాటు సీతారాం పురం గ్రామ పార్టీ అధ్యక్షుడు వరికల రతన్,ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు సజ్జన్ నాయక్, మాసంపల్లి మహేందర్, దావెర అనిల్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల రవీందర్ రెడ్డి,పులిపంపుల భాస్కర్,వడ్ల కొండ ప్రశాంత్,గొరోజు చారి, చింత నిఖిల్, ఉప్పుల ప్రకాష్,కొంగరి ఉమేష్, పత్తేపురపు శేఖర్,చింత శ్రీకాంత్,కదరి అంజయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోను సన్మానించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల నూతన ఎంపీడీఓ కే.లక్ష్మి నారాయణను దేవరుప్పుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్.వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,నాయకులు పత్తేపురపు శేఖర్,తోటకూరి రమేష్,చింత నిఖిల్,ఉప్పుల ప్రకాష్,కడారి అంజయ్య, తదితరులున్నారు.




## సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి కావాలి

- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి
- ఓయూలో ముగిసిన సోషియాలజీ జాతీయ సదస్సు

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి నమూనా కావాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి పేర్కొన్నారు.ఓయు సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ "అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో జరిగిన ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ. ఆర్ .లింబాద్రి మాట్లాడుతూ గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగింది, ఇప్పుడు ఏం జరగాలి అనే అభివృద్ధి దృక్పదాలపై జాతీయ సదస్సును నిర్వహిస్తున్నందుకు సోషియాలజీ డిపార్ట్మెంట్ ను ఆయన అభినందించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరెందుకు తగిన కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి దృక్పథాలలో అనేక నమూనాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అనగారిన వెనుకబడిన వర్గాల తో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి, దళిత గిరిజన అభివృద్ధి మొదలైన అంశాలు చూడాల్సి ఉంటుందన్నారు. ముగింపు సదస్సుకు గౌరవ అతిథిగా హాజరైన ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొ. బి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ పునర్ నిర్మాణము లో సుస్థిరమైన అభివృద్ధి ఎంతో కీలకమైంది అన్నారు.

అధ్యాపకులను, విద్యార్థులను పరిశోధనలు చేసేందుకు గాను ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఆర్థిక సహాయం అందిస్తూ ప్రోత్సహిస్తుందని అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. గణేష్ మాట్లాడుతూ. పాలసీ నిర్ణయాలలో ఇప్పటివరకు అధికారులు, రాజకీయ నాయకులు మాత్రమే భాగస్వాములు అవుతున్నారని అయితే ఇందులో అకాడమీషన్స్ ను కూడా భాగస్వాములను చేస్తే అభివృద్ధి ప్రణాళికలు సమర్థవంతంగా తయారు చేయవచ్చు అన్నారు. తమ ఉద్దేశం తెలంగాణ సమాజం అభివృద్ధి కావాలన్నదేనని అందుకే మూడు రోజుల జాతీయ సదస్సు నిర్వహించామని వివరించారు.సదస్సులో పరిశోధన పత్రాలు, డిబేట్స్ డిస్కషన్ అన్నింటినీ క్రోడీకరించి తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఒక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొ. కె. అర్జున్ రావు, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొ. పి .విష్ణుదేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బీనవేణి రామ్ షెఫర్డ్, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన ఏసిపిని సన్మానించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** వర్ధన్నపేట నూతన ఏసిపి ఏ.నర్సయ్య నేడు దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ కు రాగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మర్యాద పూర్వకంగా వారిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నాయకులు పత్తేపురపు శేఖర్,తోటకూరి రమేష్, చింత నిఖిల్,ఉప్పుల ప్రకాష్,కడారి అంజయ్య, తదితరులున్నారు.



## కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టీఎస్ఆర్టీసీ) అధ్వర్యంలో ఇంటింటికీ కార్గో సేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఖమ్మం రీజియన్ ఏ ఎఎంటి పవన్ కుమార్ అన్నారు గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో కార్గో సేవలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్గో సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా కార్గో సేవలు ఉపయోగించుకోవచ్చని తెలిపారుమరిన్ని వివరాలకు ఆఫీస్ నెంబర్ 8121864692,7670938727, వేలాద్రి మార్కెటింగ్ ఎగ్జిక్యూట్ 9154298758 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, వేలాద్రి,సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర వేత్తలకు స్థానమెక్కడ



**ఆర్.ఎల్.మూర్తి**
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు
ఓయూ రీసెర్చ్ స్కాలర్

స్టీఫెన్ హకింగ్ చెప్పినట్లు ఈ మానవుని జీవిత సగటు ప్రయాణంలో సృష్టి నిర్దిష్ట వాస్తవాలు తెలవని అంశాలు అనేకం ఉన్నాయి ,అనేక సందేహాలుఇంకా నివృత్తి కావాల్సి ఉంది వీటి ఫలితంగానే ఇంకా ఆశాస్త్రీయ విశ్వాసాలు బలంగా ఉన్నాయి.ఇవి నేడు పాలకులు,పెట్టుబడి దారుల యొక్క అవసరాల రీత్యా మరింత ప్రజలను మభ్య పెట్టడానికి సాధనాలుగా ఉపయోగిస్తున్నారు.వీటిని ఆధారం చేసుకోనీ దోపిడిదారులు సులువుగా ప్రజలను దోచుకొంటున్నారు.నేటి ప్రభుత్వాలకు మూడ విశ్వాసాలు మీద ఉన్న శ్రద్ధ విద్య మీద లేదనేది వాస్తవం.ఈ మధ్య కాలంలో భారత ప్రధాన మంత్రి హోదాలో అయోధ్య గుడి ప్రారంభించడం దీనికి నిదర్శనమే.సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో వినాయకుడి కి ప్లాస్టిక్ సర్జరీ ద్వారానే తల పెట్టినట్లు, పుష్పక విమానంలో రావణాసురుడు సీతను ఎత్తుకెల్లినట్లు వాస్తవానికి ఆధారాలు లేని అశాస్త్రీయ,అభూత కల్పనలు పాలకులు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారు. కర్మ , జ్యోతిష్య, పింఢ, భూతవైద్య శాస్త్రాలను విద్యలో కొర్సులుగా పెడుతున్నారు. దీనితో విద్యార్థులు తర్కంగా ఆలోచించే స్వభావాన్ని కోల్పోతారు.ప్రశ్నకు చోటు లేకుండా జాగ్రత్త గా విద్యారంగంలో చొప్పిస్తున్నారు. నాడు సమాజంలోకి విజ్ఞానపు వెలుగులు నింపిన శాస్త్ర వేత్తలు సోక్రటీస్, గెలీలియో, బ్రానో ను ఎలా భౌతికంగా లేకుండా చేశారు నేడు అదే పరిస్థితి దాపురించింది. నరేంద్ర దబోల్కర్, కల్బుర్గి గౌరీ లంకేష్‌లాంటి మేధావులు హత్యలు దీనిలో భాగమే.

నేడు ప్రత్యేకంగా సైన్స్ వాస్తవికతను ప్రజలకు బలంగా నేర్పాలిసిన అవసరం ఏర్పడింది, దానిలో భాగంగానే విజ్ఞానపు ఆవిష్కరణ కోసం వాళ్ళ జీవితాలను మొత్తం దారపోసిన సైంటిస్ట్ లు కూడా ఫిలాసపర్స్, సమాజ శాస్త్రవేత్తలకు ఏమాత్రం తక్కువ కాదుని చెప్పాలి ,ఆర్యబట్ట,టాలమి, కోపర్నికస్, గెలిలియో, న్యూటన్,ఐన్ స్టీన్,స్టిపెన్ హకింగ్ వీళ్లంతా మన సమాజపు హీరోలే, ప్రజలతో నేరుగా వీళ్లకు సంబంధాలు లేకపోవచ్చు కానీ వాళ్ళ నిర్వరామ శ్రమ తో వచ్చిన ఫలితాలు, ఈ సృష్టి పురోగమన దిశకు దారితీసిందినేది మాత్రం వాస్తవం.

ఉదాహరణకు అందమైన మల్లె పువ్వు దండలో దారం లాంటి వాళ్లే శాస్త్రవేత్తలు. పైనున్న మల్లె పువ్వులు కనపడుతాయి కానీ దారం కనపడదు,ఆ దారం విలువు ను గుర్తించేంది సమాజాభివృద్ధివాస్తవిక వాదులు మాత్రమే. అందుకే వీళ్ళ జయంతి వర్ధంతిలు ఘనంగ నిర్వహించాలి,ప్రపంచనికి వెలుగులు పంచి తాను మాత్రం చీకటి జీవితాన్ని గడిపిన థామస్ అల్వా ఎడిసన్ జీవితం ఎంత మందికి తెలుసు? అందుకే అనేక మంది మరుగునపడిన శాస్త్రవేత్తలు జీవితాలను వెలుగులోకి తీసుకరావాల్సిన అవసరం నేడు ఏర్పడింది. దీనితో పాటు శాస్త్ర వేత్తలు జీవితాలను పాఠ్యాంశాలలో పెట్టాలి.విద్యార్థులకు వారి పేరుతో ఫెలోషిప్ ,స్కాలర్ షిప్ ఇచ్చి ప్రోత్సహించాలి.సైన్స్ పరిశోధనకు జిడిపిలో కనీసం మూడు శాతం నిధులు కేటాయించాలి.నేడు విజ్ఞానపు వెలుగుల కోసం ప్రపంచపు సరిహద్దులు తుడిచివేయలి. ఎంతలా అంటే బాడీలో ఒక్కొక్క పార్టు సచ్చుపడిపోతున్న చావుకు పాడే సిద్ధమై వెంటిలేటర్ మీద ఉండి కూడా బ్లాక్ హోల్స్ గురించి ఆలోచించే స్టీఫెన్ హాకింగ్ లా సమాజ పురోగతి కోసం ప్రయత్నం చేయాలి. విజ్ఞానపు పరిమళాలను వెద్దజల్లడమే నేడు శాస్త్ర వేత్తలకు మనం ఇచ్చే ఘన నివాళి.

## మహిళా కమిటీల ఏర్పాటు



**శంకర్పల్లి, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శంకరపల్లి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం టంగుటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీలను పుష్పమ్మ అధ్యక్షురాలుగా కవిత ఉపాధ్యక్షురాలుగా యాదమ్మ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగారెడ్డి రాజిరెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షులు యాదిరెడ్డి నర్సింలు వెంకట్ రామ్ రెడ్డి మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగమణి ఉపాధ్యక్షులు బి సుశీల ప్రధాన కార్యదర్శి ప్రత్యూష రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ రమ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది

- రైతులకు పాన్ - రక్షణ దుస్తులు (పి. పి.ఈ కిట్టు)పై అవగాహన

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని సోమారం గ్రామపంచాయతీ పరిధిలో గల గర్రపల్లిలో రైతులకు డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు సమన్వయకర్త ఎడ్ల సోని మాట్లాడుతూ రైతులు క్షేత్ర ప్రదర్శన చేసి పురుగుల ఉధృతి ఎక్కువైనప్పుడే ఆ పురుగుకు సంబంధించిన ఒకే మందును మాత్రమే స్ప్రే చేయాలని, రెండు లేదా అంతకన్నా ఎక్కువ రకాల పురుగు మందులు కలిపి (కాక్టైల్స్ ) స్ప్రే చేయరాదని, ఒకవేళ స్ప్రే చేస్తే రైతులకు పెట్టుబడి పెరుగును, శత్రు పురుగులు తమ రోగ నిరోధక శక్తి పెంచుకుంటాయని, పంట ఆరోగ్యం దెబ్బతిని పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది అని రెండు రకాల పురుగు మందులు కలిపి కంపెనీవారు కాంబినేషన్ రూపంలో మార్కెట్లో అందుబాటులో ఉన్న కాంబినేషన్ పురుగు మందులు పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు



## వాహనాల దొంగలు అరెస్ట్

- పార్కింగ్ చేసిన వాహనాలే లక్ష్యంగా దొంగతనాలు
- రూ.2,77,000 నగదు,2 సెల్ ఫోన్లు, కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ

**నల్లగొండ, విశాలభారతి:** పార్కింగ్ చేసిన వాహనాలే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగలని మిర్యాలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు కేసు వివరాలని వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 30న పెద్దవూర మండలం చిన్నగుడెం గ్రామం కు చెందిన రావుల శంకర్ అను వ్యక్తి, TS 05 UE 9255 నెంబర్ గల టాటా ఎసి ట్రాలీలో అతనికి చెందిన కొన్ని గొర్రె పిల్లలను మిర్యాలగూడ అవంతిపురం సంతలో అమ్ముకున్నాక వచ్చిన 97,000 నగదును తువాల నందు చుట్టి టాటా ఏస్ క్యాబిన్ డిక్కీలో పెట్టుకొని తిరిగి తన సొంత గ్రామానికి వెళుతూ వారి వాహనమును ఎఫ్. సి ఐ దగ్గరలో ఆపుకొని హోటల్ కు వెళ్లి వచ్చేసరికి ఎవరో వారి వాహనము ముందు డోర్ గ్లాస్ ను పగలగొట్టి క్యాబిన్ డిక్కిలో గల అట్టి గొర్రెలను అమ్మిన నగదును దొంగలించుకుని పోయినారు. బాధితుడు ఇచ్చిన పిర్యాధుతో క్రైం.నం 20/2024 అ/సె ఐపిసీ 379 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఫిబ్రవరి 29 బాదలాపురం బస్ స్టేజ్ వద్ద కోదాడజడ్చర్ల ఎన్ హెచ్ 167 రోడ్డుపై వాహనాలు తనిఖీ చేస్తుండగా AP 39 HJ 8369 నెంబరు గల ఎర్టిగా కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారి కారును ఆపి చూడగా, వారి వాహనంలో అద్దాలను పగలగొట్టుటకు వాడే పనిముట్లు, కొంత నగదు కలిగి ఉండగా వారిద్దరిని విచారించగా నెల్లూరు జిల్లాకి చెందిన పిట్ల మహేష్, ఆవుల రాకేష్ లమని వారు పై నేరంతో పాటు మిర్యాలగూడెంలో రెండు చోట్ల నగదు దొంగిలించినట్లు ఒప్పుకోవడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మూడు కేసులకు సంబంధించిన మొత్తం చోరీ సొత్తు రూ.2,77,000 నగదు, రెండు సెల్ ఫోన్లు ఒక ఎర్టిగా కారు మరియు కొన్ని పనిముట్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ పంపడం జరుగుతుందని తెలిపారు.కేసులను త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుబడి చేసి, చోరీ చేసిన సొత్తు రికవరీ చేసిన మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, రూరల్ ఎస్.ఐ జి. సతీష్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుల్ లు ప్రబాకర్ రెడ్డి, శ్రీనివాస్, సైదులు లని డిఎస్పీ అభినందించారు.




## చిన్నారుల ప్రతిభ ప్రశంసనీయం

**మరిపెడ, విశాలభారతి:** తమ పాఠశాల లో నర్సరీ ఎల్కేజీ యూకేజీ చదువుతున్న చిన్నారుల ప్రతిభ ప్రశంసనీయమని విజయవాడ ఎఫ్సిసి ప్రొవెన్షియల్ సిస్టర్ ఆల్ఫాన్సా అబ్రహం చిన్నారులను ప్రశంసించారు. మండల కేంద్రంలోని స్థానిక సెయింట్ అగస్టీన్స్ పాఠశాలలో బుధవారం రాత్రి కిండర్ గార్టెన్ దినోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల బెలూన్లు పూలతో అలంకరించిన స్టేజీపై నర్సరీ ఎల్కేజీ యూకేజీ చిన్నారులు నృత్య, ఉపన్యాస ఏకపాత్రాభినయాలు ప్రదర్శించారు. విద్యార్థులు వారి హావభావాలను వ్యక్తపరచు చేసిన నృత్య నాటకాలు చూపర్లను విశేషంగా ఆకట్టుకున్నాయి. అల్లూరి సీతారామరాజు సైనికులు, బతుకమ్మ ఉత్సవాలు తదితర ప్రదర్శనలు విద్యార్థులు ఇచ్చారు. తొలుత అతిధులకు విద్యార్థులు గౌరవ వందనం సమర్పించి జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఫ్ సి సి ప్రోవెన్షియల్ సిస్టర్ ఆల్ఫాన్సా అబ్రహం మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థుల వయసుకు తగిన రీతిలో విద్యను బోధిస్తూ ఆటపాటల తో విద్యార్థుల చదువులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఫాదర్ జాకబ్ ,కరస్పాండెంట్ సిస్టర్ షీనాటో మ్, ప్రిన్సిపల్ సిస్టర్ దీనప్రిన్సిపల్ సిస్టర్, దీన థామస్ ఎల్కేజీ, విభాగపు ప్రిన్సిపాల్ సిస్టర్ ట్విన్సి , వైస్ ప్రిన్సిపాల్ ఫ్రాన్సి సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## మా జీతాలు మాకు ఇప్పించండి

- అధికారులను వేడుకుంటూ వసతిగృహ కార్మికుల ధర్నా

**పినపాక , విశాలభారతి:** మా జీతాలు మాకు ఇప్పించండి బాంచన్ మీ కాళ్లు మొక్కుతాం అంటూ వసతి గృహ కార్మికులు అధికారులను వేడుకుంటున్నారు. పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పినపాక పోస్టుమెట్రిక్ వసతిగృహ కార్మికులు పినపాక మండలం ఐలాపురం ఆశ్రమ పాఠశాల ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరసనకు సీఐటీయు మద్దతుగా నిలిచింది. ఎంతోకాలంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పిల్లలు సైతం అర్ధాకలి తో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమ్మె చేసినప్పుడు జీతాలు ఇస్తానని హామీ ఇచ్చారు తప్ప ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా పీవో స్పందించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో వసతి గృహ మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, మానస, ఉదయలక్ష్మి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణ అవకతవకలపై విచారణ జరపాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్



**సూర్యాపేట,విశాలభారతి:** పట్టణంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణం లో జరుగుతున్న నాసిరకం పనులపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. గురువారం 9వ వార్డులో జరిగిన సిపిఎం శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో వేసిన సిసి రోడ్లు, తారు రోడ్లుల నిర్మాణం నాసిరకంగా చేపట్టారని విమర్శించారు. సరే అయిన పద్ధతులలో సిమెంటు, ఇసుక, కంకర వాడలేదన్నారు. రోడ్లు వేసి వారం రోజులు తిరగక ముందే రోడ్లు ఖరాబై పెచ్చలు ఊడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని అతని లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట పట్టణంలో జరిగిన రోడ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యురాలు గండమల్ల భాగ్యమ్మ, శశిరేఖ, దొంతుల చంద్రయ్య, భాగ్యమ్మ, సైదమ్మ, ప్రమీల, జ్యోతి, బాచి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ

**నూతనకల్, విశాలభారతి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుతనకల్ నందు సహకార సంఘం చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో భాగంగా సంఘమునకు నాబార్డ్ నుండి స్వల్పకాలిక ఋణములు 15,00,000 రూపాయలు అలర్ట్మెంట్ ఇచ్చారు. అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు తీర్మానించి అమోదించరు. ఈ కార్యక్రమంలో సీఈఓ సమ్మెట వెంకన్న సొసైటీ డైరెక్టర్లు ఏలేటి నారాయణ రెడ్డి, మతంగి వెంకన్న, కాసోజు మదనచారి, గాదుదుల లింగయ్య, తొట్ల లక్ష్మయ్య, సంజీవ రెడ్డి, మల్లయ్య , కార్యాలయ సిబ్బంది యాస రజిత, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily

శుక్రవారం,
01.03.2024
హైదరాబాద్



# క్రైస్తవుల సమస్యలు పరిష్కరించండి

- ముఖ్యమంత్రిని కలిసిన క్రైస్తవ ప్రతినిధులు

**నల్లగొండ, విశాలభారతి:** క్రైస్తవుల సమస్యలని పరిష్కరించాలని కోరుతూ ఏఐసిసి మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ థామస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు నల్లగొండ ఉమ్మడి జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి,మెదక్ జిల్లా క్రైస్తవ సంఘాల చైర్మన్ బి. యస్. రూబెన్, టిసి డబ్లు ఎ చైర్మన్ నల్లి మెల్లి మోసెస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడి ఆనంద్, సిసిటి చైర్మన్ పోకల అశోక్ లు సిఎం రేవంత్ రెడ్డిని డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. క్రైస్తవుల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.

# డాక్టర్ బంటు కృష్ణను సన్మానం

- టిఎస్ జే ఏ జర్నలిస్టులు



సూర్యాపేట, విశాలభారతి: పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజంలో పిహెచ్ డి చేసి డాక్టరేట్ పట్టా పొందడంతో పాటు బంగారు పతకాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత "డాక్టర్" బంటు కృష్ణను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, రాష్ట్ర కమిటీ,ఉమ్మడి జిల్లా కమిటీ, సభ్యులు గురువారం సాయంత్రం బంటు కృష్ణ గృహానికి వెళ్లి ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కందుకూరి యాదగిరి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో గత 30 సంవత్సరాలుగా స్థానిక వార్తలతో పాటు జాతీయ అంతర్జాతీయ కథనాలతో వివిధ పత్రికల్లో వార్త కథనాలు రాస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి జర్నలిజం పై తన చేసిన ప్రత్యేక పరిశోధన, అధ్యయనం ద్వారా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించడం పట్ల జర్నలిస్టు సమాజం అంతా హర్షిస్తుందని తెలిపారు. జర్నలిజం అంటేనే కత్తి మీద సాము లాంటి వృత్తి అని, ఇలాంటి వృత్తిలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ తనతోటి జర్నలిస్టులకు, కొత్తగా జర్నలిజం రంగంలోకి వచ్చిన వారికి, వస్తున్న వారికి అనేక సలహాలు, సూచనలు చేస్తూ అందిస్తూ మార్గదర్శకుడుగా ఉంటూ, జర్నలిస్టు వృత్తికి వన్నె తీసుకొస్తూ జర్నలిజంలో అగ్ర శిఖరాలకు చేరుకొని అరుదైన ఘనతను బంగారు పతకం సాధించి సూర్యాపేట పేరును దిగంతాలకు చాటి మంచి పేరు తీసుకొచ్చిన బంటు కృష్ణ ఎంతోమంది పాత్రికేయులకు ఆదర్శంగా నిలబడ్డారని ప్రశంసించారు. జర్నలిస్టుల అసోసియేషన్లకు, యూనియన్లకు అతీతంగా గోల్డ్ మెడల్ సాధించిన బంటు కృష్ణను సన్మానించడం తమ వృత్తిని గౌరవిస్తున్నట్లు భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ఉండి ఒకరినొకరు గౌరవించుకోవాలని, ఎక్కడా చులకన కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బంటు కృష్ణ మాట్లాడుతూ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించిన తనను తోటి సహచర జర్నలిస్టులు గుర్తించి సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలుపుతూ సమాజానికి జర్నలిస్టులు ఆదర్శంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**భద్రాద్రి, విశాలభారతి:** విద్యార్థులు వంట చేసుకొని తిని సమయానికి పరీక్షకు హాజరు కాలేని పరిస్థితి ఏర్పడితే గిరిజన సంక్షేమ అధికారులే బాధ్యత వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం అన్నారు. గురువారం నాడు నూతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో వర్కర్స్ పెండింగ్లో ఉన్న 18 నెలల కాలం వేతనాలు చెల్లించాలని కోరారు, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు, పరీక్షలు జరుగుతున్నందున గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో నివాసం ఉంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు వండే వారు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారని, విద్యార్థులు వసతి గృహం వదిలి ఇండ్లకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యూ, పిడిఎస్ యూ విద్యార్థి సంఘాలు, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, జిల్లా అధ్యక్షురాలు కె సంధ్య, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎ.సాంబ, పిడిఎస్ యూ జిల్లా కోశాధికారి జె గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందుల మాఫియా

- గిరిజన రైతుల రక్తం తాగుతున్న పురుగుమందుల షాపుల నిర్వాహకుల
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారులు



**భద్రాచలం, విశాలభారతి:** దుమ్ముగూడెం చర్ల మండలాల్లో గిరిజనులతో పాటు గిరిజన ఇతరులు కూడా వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ వాణిజ్య పంటలైన మిర్చి పత్తి సాగు ప్రధానంగా మన ప్రాంతాల్లో జరుగుతుంది. అయితే గడిచిన మూడు సంవత్సరాల నుండి మిర్చి దిగుబడి అంతా ఆశాజనకంగా లేకుండా రైతును. ఆర్థికంగా కుంగా తీస్తూ వస్తున్నాయి అయితే ముల్గే నక్క మీద తాటిపండు పడినట్టు ఈ సంవత్సరం మిర్చిలో ఎర్రనల్లి ప్రభావం తీవ్రంగా ఉండటం వలన గత మూడు సంవత్సరాల కంటే ఈ సంవత్సరం అధిక నష్టం వాటిల్లి పత్తి కూడా ధర లేక రైతు తీవ్రంగా నష్టపోయాడుఅయితే ఇంత జరుగుతున్న వ్యవసాయ అధికారులు మాత్రం రైతులకు ఎటువంటి సూచనలు సలహాలు అందించకుండా గ్రామ స్థాయిలో ఎటువంటి సభలు సమావేశాలు నిర్వహించకుండా చోద్యం చూస్తూ ఉండిపోయారు వ్యవసాయ అధికారులు మండలాల్లోని పురుగుమందుల షాపుల యాజమాన్య కొనసన్నల్లో పనిచేయటం జరుగుతుంది. వారిచ్చిందే మందు చెప్పిందే రేటుఅన్న చందంగా పరిస్థితి తయారయింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో రైతుకి అధిక ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ ప్రభుత్వం అయితే రైతుబంధు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎరువులు సబ్సిడీ సాయం నకిలీ విత్తనాలు అరికట్టటానికి పిడి ఆక్ట్ ఉన్న ఈరోజు కి కూడా క్షేత్రస్థాయిలో అధికారుల పనితనం వలన రైతు రాజుగా అక్షరాల్లోనే మిగిలిపోతున్నాడు తప్ప రైతుల జీవితంలో శాపగ్రస్తుడు గాని మిగిలిపోతున్నాడు రైతు పండించిన పంట షాపుల్లో అప్పులు కే సరిపోవట్లేదు వచ్చిన ఆ కాస్త దిగుబడికి పురుగుమందుల షాపుల యజమానులు తక్కువ ధరలకే పత్తి మిర్చిని కొనుగోలు చేస్తూ అధిక వడ్డీలు వేస్తూ రైతుని ఇలాగే శాపగ్రస్తుడుగానే మిగులుతున్నాడు.

# సింగర్ చిన్మయి పై కేసు నమోదు

- భారతదేశం పట్ల అనుచితంగా మాట్లాడటంతో ఫిర్యాదు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్, స్టార్ సింగర్ చిన్మయి శ్రీపాదపై గచ్చిబౌలి పీఎస్లో కేసు నమోదైంది. ఇటీవల మహిళల వస్త్రధారణ మీద సీనియర్ నటి అన్నపూర్ణమ్మ ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. దీనికి కౌంటర్ గా చిన్మయి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతదేశాన్ని స్టుపిడ్ కంట్రీగా అభివర్ణించారు. ఈ దేశంలో పుట్టడం నా ఖర్మ అని చిన్మయి వ్యాఖ్యానించారు. దీంతో కుమారస్వామి అనే వ్యక్తి గచ్చిబౌలి పీఎస్ లో కేసు పెట్టారు. చిన్మయి అన్నపూర్ణమ్మకు ఏమైనా చెప్పాలనుకుంటే నేరుగా చెప్పాలి.. అంతేకాని దేశాన్ని అవమానించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. భారత దేశంలో పుట్టడమే ఖర్మ. భారతదేశం ఒక చెత్తదేశం అని అనటం బాధాకరమన్నారు. బాధ్యతగల పౌరుడిగా తాను పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు



# ఆమ్ ఆద్మీని అణిచివేసె ఆలోచనలను బీజేపీ

- అరవింద్ కేజ్రీవాల్ కు ఈడి నోటీసులు బిజెపి నిరంకుషత్వానికి నిదర్శనం
- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజ మల్లయ్య

**సూర్యాపేట, విశాలభారతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలను చూసి తట్టుకోలేక అణిచివేతకు ప్రయత్నాలు చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇందారపూ రాజమల్లయ్య అన్నారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి నిర్మూలిస్తు నిజాయితీగా ప్రభుత్వాలను నడుపుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రివాల్ కు ఈడి నోటీసులు జారీ చేయడం బిజెపి నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. దేశమంతా కేజ్రివాల్ నాయకత్వాన్ని కోరుకుంటుందని బిజెపి చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో పరిసర ప్రాంతాలు ఆయా నియోజకవర్గాల నుంచి వచ్చే ప్రజలు కలెక్టరేట్ కు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి ఆటోలు దొరకక అధికంగా చార్జీలు వెచ్చిస్తూ కలెక్టరేట్కు చేరుకుంటున్నారని ప్రజల కోసం ప్రత్యేక బస్సు కలెక్టరేట్కు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఆప్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు అనేక సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని ప్రజావాణిలో వచ్చే సమస్యలు ఎన్ని పరిష్కరిస్తున్నారో చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కెళ్ళపల్లి శ్యాం కుమార్, కోశాధికారి మెరుగు విక్ర మేందర్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సుంచు నరసింహ, తదితరులు ఉన్నారు.



# కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలి

- ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి

**కోదాడ, విశాలభారతి:** మండల పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామంలోని హై స్కూల్ విద్యార్థులకు బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పుస్తకాల్లోని పాటలతో పాటు సమాజాన్ని కూడా అధ్యయనం చేయాలని వారు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపన చేశారు. కొమరబండ లోని బజాజ్ షోరూం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని కష్టమర్లకు నాణ్యమైన మన్నికైనటువంటి బైకులను పంపిణీ చేసి మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం కోదాడ ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్ర పుల్లారెడ్డి సుధారాణి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# బ్రీత్ ఎనలైజర్లు అందజేత

- అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్.

**విశాలభారతి, హైదరాబాద్:**
రోడ్డు ప్రమాదాలను అరికట్టే చర్యలలో భాగంగా భాగంగా రోడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రీత్ అనలైజర్ల ఒకరోజు శిక్షణ కార్యక్రమం రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వేలు మరియు రోడ్ సేఫ్టీ అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఒక్కరోజు శిక్షా కార్యకమం అనంతరం ఆధునిక బ్రీత్ అనలైజర్ లను వినియోగించే విధానంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల మరియు కమిషనరేట్ల సంబంధిత అధికారులు హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులకు అడిషనల్ డీజీపీ సర్టిఫికెట్లను మరియు ఆధునిక బ్రీత్ అనలైజర్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బ్లూటూత్ కు అనుసంధానం చేస్తూ లెక్కించే విధానం ఈ ఆధునిక బ్రీత్ ఎనలైజర్ల పరికరాలలో ఉందన్నారు. వీటిని వినియోగించే విధానంపై శిక్షణ ఇచ్చేందుకు నైపుణ్యం కలిగిన సిబ్బందితో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో ఆధునిక పరికరాల సహాయంతో రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న వారికి అవగాహన కల్పించడం మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఈ రకమైన ప్రమాదాలను నియంత్రించాలన్నారు. కేసులను నమోదు చేయడంతో పాటు సాధ్యమైన సందర్భాలలో వారికి ఈ రకమైన ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, జరిగే నష్టాన్ని వారికి వివరించాల్సి ఉందన్నారు. ప్రమాదాల బారిన పడితే వారితోపాటు వారి కుటుంబ సభ్యుల దయనీయ స్థితిని వారికి వివరించాలన్నారు. ఈ పద్ధతుల ద్వారా ఈ రకమైన రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ సూచించారు. ఈ సందర్భంగా 50 బ్రీత్ అనలైజర్ లను అందజేసిన డయాజియో మరియు సిఎస్ఆర్ బాక్స్ స్వచ్ఛంద సంస్థ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. డీఎస్పీ వహీదుద్దీన్ , సిఎస్ఆర్ బాక్స్ నిర్వాహకులు రజత్ సరోహ లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభం

- డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి

**కోదాడ, విశాలభారతి:** విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభం అవుతుందని జిల్లా అసంక్రమిత వ్యాధుల వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు పరీక్షల్లో భయం లేకుండా సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. విద్యాభ్యాసంలో పరీక్షలు సహజమని వాటిని ప్రణాళిక బద్ధంగా చదువుతూ ఉత్సాహంగా ఉండాలన్నారు. యోగ, ఆరోగ్య సూత్రాలు, ఏకాగ్రత, మేధోశక్తి పెంచుకునే మార్గాలను సూచించారు. ప్రతి దశలో ఎదురయ్యే విజయాలను, సవాళ్ళను ఎదుర్కొంటూ సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్ పద్మ, బి రుక్మిణి, బి సరిత, హెడ్ కానిస్టేబుల్ మంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రతి తహసిల్దార్ కార్యాలయానికి మూడు ప్రత్యేక బృందాలు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** ప్రభుత్వం దరణిపై ప్రత్యేక దృష్టి పెట్టినందున అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మండల తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ చాంబరు నందు తాసిల్దార్లతో ఏర్పాటు చేసిన ధరణి దరఖాస్తుల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ధరణి దరఖాస్తులు పరిశీలన దిశగా అన్ని తహశీల్దార్ల కార్యాలయాల వద్ద మార్చి నెల 1 నుండి 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. అన్ని తహసిల్ కార్యాలయాల్లో 3 బృందాలను ఏర్పాటు చేస్తాని పేర్కొన్నారు. ధరణి పరిశీలనలో భాగంగా రెవెన్యూ బృందాలతో పాటు ఇతర శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధరణి మాడ్యూల్స్ అధికారుల వారీగా బదలాయింపు 1. తహసీల్దార్ స్థాయి : అసైన్డ్ భూములు, వారసత్వం కోసం దరఖాస్తులు, నిర్దిష్ట భూమి విషయాలపై పిర్యాదు దరఖాస్తులు, ఖాతా విలీనం కోసం దరఖాస్తులు తహసీల్దార్ పరిష్కరిస్తారు. 2, ఆర్ డివో స్థాయిలో పాస్ బుక్ లేకుండా నాలా కోసం దరఖాస్తులు, కోర్టు కేసులు, పాస్ బుక్ డేటా మార్పు చేర్పులు, ఆర్.డి.ఓ స్థాయిలో పరిష్కరించబడుతాయని అదేవిదంగా మూడవ స్థాయిలో మాడ్యూలు కోసం తుది అధికారం కలెక్టర్ కు ఉంటుందని తెలిపారు. ఏ అధికారి ద్వారా దరఖాస్తులు తిరస్కరణ జరిగితే సబంధిత దరఖాస్తుదారునికి తిరస్కరణకు గల కారణాలు తెలియచేయలసి ఉంటుందని అన్నారు. సమావేశంలో అన్ని మండలాల తహశీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని బహుళ అంతస్తులు

- పట్టించుకోని మున్సిపాల్ అధికారులు.



**విశాలభారతి,నాగారం :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గరలో ఉన్న సర్వే నంబర్ 278 ,279 లో జి ప్లస్ టు పర్మిషన్ తీసుకొని ఐదు అంతస్తుల భవనం నిర్మించడం జరుగుతున్నది.మళ్ళీ దానిపైన అధికంగా పెంట్ హౌస్ కూడా నిర్మాణం చేపడుతున్నారు.ఇటువంటి అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం జరుగుతుందని తెలిసి కూడా మున్సిపల్ అధికారులు ఏ మాత్రం ఇటువంటి కట్టడాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి సర్వే నెంబర్ 414/1 ఆర్ ఎల్ నగర్ శ్రీనివాస కాలనీలో రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం జరిగింది. ఇట్టి అక్రమ నిర్మాణం గురించి మున్సిపల్ కమిషనర్ కు అరు నెలల క్రితం కాలనీ వసూలు అంత కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసి అరు నెలల కాలం గడుస్తున్నా మున్సిపల్ కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విచారం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు. దీని గురించి మున్సిపల్ కమిషనర్ ను ఎన్నిసార్లు అడిగినా కాలం వెళ్లదీస్తున్నారు కానీ అక్రమ నిర్మాణంపై ఎటువంటి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఎక్సైజ్ సీఐని కలిసిన గౌడ సంఘం

**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎక్సైజ్ సిఐ ఎస్ బాబాను చిగురుమామిడి గౌడ్ సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం గౌడ్, గౌరవాధ్యక్షులు ఆకుల మొగిలి గౌడ్, గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర పరశు రాముడు గౌడ్ లు గురువారం మర్యాదపూర్వకంగా తిమ్మాపూర్ స్టేషన్లో కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



## వెన్నంపల్లి సమ్మక్క సారలమ్మల హుండీల లెక్కింపు

**చైర్మన్ పైడిమల్ల తిరుపతి గౌడ్**

**సైదాపూర్, విశాల భారతి:**మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ సమ్మక్క సారలమ్మల హుండీల లెక్కింపు జరిగిందని చైర్మన్ పైడిమల్ల తిరుపతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వెన్నంపల్లిలో స్వయంభుగా వెలసిన సమ్మక్క, సారలమ్మ జాతర ముగిసింది. నాలుగు రోజులపాటు గద్దెలపై పూజలందుకున్న దేవతలు.. శనివారం సాయంత్రం వనప్రవేశం చేయడంతో మహాజాతర ముగిసింది. దీంతో హుండీల లెక్కింపు కగా రూ.36706, రెండు 25 గ్రాముల వెండి వచ్చినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సారబుడ్ల రాజిరెడ్డి పైడిపల్లి అరవింద్ సందుపట్ల రవీందర్ రెడ్డి కంది ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండలంలోని హంస వాహిని విద్యానికేతన్ లో భౌతిక శాస్త్రవేత్త "సర్ సివి రామన్ " జ్ఞాపకార్థం పాఠశాల మేనేజ్మెంట్ ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ సంపత్ హాజరై.. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల మేనేజ్మెంట్ చక్రవర్తి, మన్ సింగ్ విచ్చేసిన అతిథులకు ప్రొఫెసర్ సంపత్ మరియు రాంబాబు లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలను స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలుపుతూ జాతీయ సైన్స్ దినోత్సవ సెలెబ్రేషన్స్



జరుపుకోవడం లో భాగంగా ఆయనను ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చక్రవర్తి, మాన్సింగ్, రాజేశ్వర్, రామకృష్ణ, శ్రీకాంత్, నవీన్, రాజేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం,విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్ష

**ధర్పల్లి, విశాల భారతి:**ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు విద్యార్థులు తెలుగు /హిందీ/ సంస్కృతం పేపర్ 2 పరీక్ష రాశారు. పరీక్షా కేంద్రంలో 444 మంది విద్యార్థుల కు గాను 440 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. (4) నలుగురు విద్యార్థులు గైహాజరయ్యారని.. ఈరోజు పరీక్షా కేంద్రంలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పరీక్షల నియంత్రణ అధికారి పి.సురేష్ బాబు తెలిపారు.

# దేశానికి బీజేపీ,ప్రధాని నరేంద్ర మోడి కావాలి.

- తమిళనాడు బీజేపీ కార్యవర్గ సభ్యురాలు కుష్బూ సుందర్
- కాంగ్రెస్ ది కుటుంబ రాజకీయాలు
- మోడి కి కుటుంబం లేదు దేశ ప్రజలే ఆయన కుటుంబం



**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తల పెట్టిన విజయసంకల్ప యాత్ర జివిఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు బీజేపీ కార్యవర్గ సభ్యురాలు కుష్బూ సుందర్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పాలన కుటుంబ రాజకీయాలకు పెట్టింది పేరని ఆమె ఎద్దేవ చేశారు.దేశ చరిత్రలో 2104 ముందు తర్వాత అని చెప్పుకునే విధంగా మోడి పాలన సాగిందని వివరించారు.మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ అందించాలని ఉచిత గ్యాస్ సౌకర్యం కల్పించి ఆర్థిక స్వావలంభన కల్పించారని కొనియాడారు.అవినీతికి తావు లేకుండా సుపరిపాలన అందించిన ఘనత మోడీకే దక్కిందని వివరించారు.దేశంలో శ్రీరాముడికి నిలువ నీడ లేదు కానీ నేడు రాముడు పుట్టిన స్థలం లో రామ నిర్మాణం చేశారంటే మోడీ ధైర్యానికి పేరుగాంచారని ప్రశంసించారు.తనకంటు కుటుంబం లేని మోడీకీ దేశమే అయన కుటుంబం పాలన చేస్తు దూసుకు పోతున్నారని తెలిపారు. మరో వైపు అన్ని రంగాల్లో దేశాన్నిముందుకుతీసుకుపోతూ దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచం లోనే 5 స్థానంకు చేర్చారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పై వ్యతిరేకత తో కాంగ్రెస్ గెలిచింది తప్పా రాష్ట్రం లో కాంగ్రెస్ గెలుపు కాదన్నారు.ఇక కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం లోకివచ్చిన తర్వాత, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం తో పూర్తి గా వైఫల్యం చెందారని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితం అని చెప్పారు కానీ అందులో వాస్తవం లేదన్నారు. ప్రధాని మోడి హయాం లో పేదల కోసం 90 లక్షలు రేషన్ కార్డులు ఇచ్చి ఆకలితీర్చారని పేర్కొన్నారు.మరో వైపు రేషన్ తోనే అన్ని పథకాలకు మూలకారణం అన్నారు.మోడీ నీ గెలిపించి దేశంకు మూడో సారి సేవా చేసే భాగ్యం ఇవ్వాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇకముస్లీం మహిళా కోసం ట్రిపుల్ తలాక్ కు చెక్ పెట్టారని, మహిళాభివృద్ధి కావాలని ముద్రా లోన్ తో నేరుగా మహిళాలకు ఆర్థిక సాయం చేశారు.కాంగ్రెస్ హయాంలో ప్రతి పథకానికి వారి పేర్లు పెట్టుకున్నారని ఆరోపించారు, కుటుంబ రాజకీయాలు చేశారుని దుమ్మెత్తారు.కానీ బీజేపీ చేపట్టిన ఏ కార్యక్రమానికి మోడి పేరు లేదన్నారు. ఈకార్యక్రం లో శ్రీ గణేష్ ప్రముఖ బిజెపి నాయకులు జండా ప్రారంభించారు.మాజీ పార్లమెంటు సభ్యుడు చాడ సురేష్, నడికొండ గీత రెడ్డి,విజయ సూరణ,మాజీ మంత్రి కృష్ణ యాదవ్,గోలి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామారావు పాటిల్,కార్పొరేటర్ దీపిక, కంటోన్మెంట్ బిజెపి నాయకులు బానుక నర్మదామల్లికార్జున్, పరుశురాం,రాయల్ కుమార్, దయానంద్,బి.ఎన్. శ్రీనివాస్,శంకర్,సిల్వరి సంతోష్,సునీత యాదవ్, తదితరులు పాల్గొన్నారు...

## టిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడుగా బారి అశోక్



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టిఎస్పి)రాష్ట్ర అధ్యక్షుడుగా బారి అశోక్ యాదవ్ నియామకం అయ్యారు. అశోక్ సూర్యాపేట జిల్లావాసి, ఓయూ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతర సైనికుడిలా పోరాటం చేస్తానని, త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నిర్మాణం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. టిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వడ్డే గణేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలగాని సైదులు,రాష్ట్ర అధికార ప్రతినిధిగా వెంపటి సురేష్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వెంపటి భగత్ సింగ్,రాష్ట్ర కార్యదర్శిగా వడ్డేపల్లి సందీప్, రాష్ట్ర కోశాధికారిగా దండేపల్లి నవీన్, ఓయూ ఇన్చార్జిగా నూకల మధు యాదవ్,ఓయూ కార్యదర్శిగా కేలోత్ కిరణ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బొంతుల రాజ్ కుమార,ఏర్పుల మహేష్ నియామకాన్ని రాష్ట్ర కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ, ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**హైదరాబాద్ జేఆర్సి కన్వెన్షన్ హాల్లో తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు వివాహ మహోత్సవానికి జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



## కొండా సురేఖ ను కలిసిన జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి :**తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ,వాసు,కొఠారి వెంకటేష్, కావూరి ప్రసాద్,సాంబశివరావు తదితరులు ఉన్నారు..



## గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

**ఎంపీపీ వినీత రెడ్డి**

**చిగురుమామిడి, విశాల భారతి:**గ్రామాభివృద్ధిలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోట కింద ఇజిఎస్ ద్వారా మంజూరైనా 10లక్షల రూపాయల విలువ చేసే సిసి రోడ్డు పనులను ఎంపీపీ కొత్త వినీత రెడ్డి, అధికారులతో కలిసి గురువారం కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. నవాబుపేట గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,ఎంపీడీఓ మధుసూదన్,గ్రామ ప్రత్యేక అధికారి రంజిత్ రెడ్డి,గ్రామ ఎంపీటీసీ మంకు సప్న శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన ఔషధి కేంద్రాలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు

**కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నిర్ణయం..**

**చిగురుమామిడి, విశాల భారతి:**భారత ప్రభుత్వ రసాయనాలు, ఎరువులు మంత్రిత్వ శాఖకు చెందిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కింద ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాలను నిర్వహించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు భారత ప్రభుత్వం అర్హతను కల్పించినదని రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. గురువారం చిగురుమామిడిలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా 33రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి 4629ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వీటికి 2475 సహకార సంఘాలకు భారత ప్రభుత్వం ప్రాథమిక ఆమోదం ఇవ్వటం జరిగిందని వివరించారు. జన ఔషధ కేంద్రాలుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్న సహకార సంఘాలకు ఆయా రాష్ట్రాల కంట్రోలర్ ద్వారా 617డ్రగ్ లైసెన్సులు జారీ చేయబడటం జరిగిందన్నారు.

## బి.సి సెల్ అధ్యక్షుడికి పరామర్శ



**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బి.సి సెల్ అధ్యక్షుడు కొరాడి రాజు తల్లి ఇటీవలే మరణించారు. దీంతో విషయం తెలుసుకొని మాజి ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ కుమార్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్గల్ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి,పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య,కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు సుంకేట రవి,వేల్పూర్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాక మహేష్, మహమ్మద్ రఫీ,ఎన్ఎస్యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు స్థలంలో విగ్రహాలు వద్దే వద్దు

**పూలే విగ్రహాల ఏర్పాటుపై వివాదం..**

**చిగురుమామిడి, విశాల భారతి:**ఉన్నదే కాసింత జాగా.. అందునా రద్దీ అయిన బస్టాండ్ ప్రాంతం.. ప్రతీ వారం సంత.. పక్కనే అంబేద్కర్ , హనుమాన్ (కోతి) విగ్రహాలు.. కనీసం జనం నిలుచోవడానికి.. కూర్చోవడానికి కూడా ఖాళీ స్థలం లేని పరిస్థితి... పైగా ఇందుర్తి టు హుస్నాబాద్ రోడ్డు వెడల్పు.. ఇంతటి విపత్కర పరిస్థితుల నడుమ.. ఎక్కడ గ్రామంలో స్థలం లేనట్టు.. బస్టాండులోనే 'జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలు' ఏర్పాటు చేస్తామని ఓ సంఘం వారు పూనుకోవడం వివాదాస్పదమైంది. దీనిపై ప్రజలు, యువకులు, గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఇక ఇక్కడ వద్దు అని కొందరు అనగానే.. బస్టాండ్ వద్దనున్న మిగతా ప్రాంతాల్లో పెట్టడానికి పూలే విగ్రహ నిర్మాణ సంఘం వారు యోచించడం కూడా వివాదాస్పదమైంది. గ్రామంలో ఎంతో విశాలమైన స్థలం ఉంది. పంచాయితీ, పాఠశాల సహా ప్రభుత్వ భవనాల వద్ద.. కావాల్సినంత జాగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేస్తే ఎవరికీ ఎలాంటి చింత ఉండదు..కానీ కావాలని బస్టాండ్ వద్దనే పూలే విగ్రహాలు ఏర్పాటు చేస్తామనడంపైనే వివాదం రేగుతోంది. ఇప్పటికైనా స్థలం ఉన్న చోట పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని.. ఇరుకైన బస్టాండ్ లో వద్దని పలువురు కోరుతున్నారు.



## మేస్త్రి పని చేసే వ్యక్తి మృతి



**బాల్కొండ, విశాల భారతి :**గొట్టి గుండాల గ్రామం, కొండాపురం మండలం, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేములపాటి మాధవ మరణించడం జరిగిందని భీమ్గల్ ఎస్సై హరిబాబు తెలిపారు. ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమ్గల్ మండలం బడా భీంగల్ గ్రామంలో బుధవారం రాత్రి సుమారు 8గంటలకు దుర్గి రాకేష్ గౌడ్ బెల్ట్ షాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మరణించాడని సమాచారం రావడంతో అక్కడి వెళ్లి పరిశీలించి మృతుడిని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి లోని మార్చురీ రూమ్ కి తరలించడం జరిగిందని అన్నారు. మృతుని వద్ద దొరికిన ఫోన్ ఆధారంగా మృతుని పేరు వేముల పాటి మాధవ (37),తండ్రి మాల కొండయ్య,కులం చాకలి,వృత్తి మేస్త్రి పని, గొట్టి గుండాల గ్రామం, కొండాపురం మండలం,నెల్లూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ కు చెందినవారని గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# వంద పడకల ఆసుపత్రిలో రోగులకు అవస్థలు

**మంచిర్యాల, విశాల భారతి:** 13వ వార్డులోని 100 పడకల ఆసుపత్రిలో వచ్చే రోగులను సరిగ్గా చూడడం లేదని, సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనిరోగులు ఇబ్బందికి గురి అవుతున్నారని టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆసుపత్రి సూపర్డెంట్ రవికుమార్ ని, సిబ్బందిని పిలిచి మాట్లాడారు. ఇదే సమస్యపై సూపర్డెంట్ మాట్లాడుతూ ఇకనుండి ఇలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఉన్న సమస్యలను సూపర్డెంట్, తెలియజేయడంతో ఎమ్మెల్యే తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బస్తి ప్రజలు తదితరులు.

# ఎంపి రేసులో కొయ్యల ఏమాజి?

## నేతకానీలకు టికెట్ ఇస్తే గెలుపు



**మంచిర్యాల, విశాల భారతి:** దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. ఒకవైపు ఎండలతో వేడెక్కుతుంటే, మరో వైపు ఎన్నికల వేడి ఊపందుకుంది. అన్ని పార్టీల్లోనూ ఎన్నికల హడావిడి మొదలైంది. కేంద్రములో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం గిరాకీ ఎక్కువగా ఉంది. పార్లమెంట్ అభ్యర్థిగా తన కుమారుడు వంశీ కృష్ణను తన వారసుడిగా గెలిపించి సత్తా చాటాలని వివేక్ వెంకటస్వామి చూస్తుండగా, అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బిజెపిలో ఉండి చివరి నిమిషంలో కాంగ్రెస్ లో చేరి బీ జేపీ పార్టీ దెబ్బ తినడానికి కారకుడైన వివేక్ వెంకట స్వామినీ రాజకీయంగా దెబ్బ తీయాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా వ్యూహం పన్నుతున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లిలో రసవత్తర పోటీ నెలకొనే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సైతం రాష్ట్రంలో (10) పది పార్లమెంట్ స్థానాలను ఎలాగైనా గెలుపొందాలని పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నది. ఎలాగైనా పెద్దపల్లిని కమలం ఖాతాలో వేసుకోవాలని, కాంగ్రెస్ ను 'డీ' కొట్టే రేసు గుర్రం కోసం ఎదురు చూస్తున్నది.

**రేసు గుర్రం కొయ్యల?**

వివేక్ వెంకట స్వామి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కొని, ఓడించగల సత్తా కేవలం కొయ్యల ఏమాజికి మాత్రమే ఉందని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయ పడ్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బెల్లంపల్లి అసెంబ్లీకి అభ్యర్థిగా కొయ్యల ఏమాజి పేరును ప్రకటించారు. కానీ చివరి నిమిషంలో బి.ఫామ్ శ్రీదేవికి ఇవ్వడంతో పోటీ నుండి విరమించారు. కాంగ్రెస్ ను ఓడించే సత్తా కేవలం ఏమాజికి మాత్రమే ఉందని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.

**నేతకానీల ఓట్లే కీలకం..**

పార్లమెంట్ పరిధిలో ఉన్న మూడు లక్షల నేతకానిల ఓట్లే గెలుపు ఓటములను నిర్దేశించనున్నాయి. వారి ఓట్ల సంఖ్యను గుర్తించి బిఆర్ఎస్ పార్టీ గతంలో పెద్దపల్లిలో నేతకానీలకు టికెట్ ఇచ్చింది. రాష్ట్రంలోని మూడు ఎస్సి రిజర్వ్డ్ స్థానాల్లో నాగర్ కర్నూల్, వరంగల్ మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వనుండగా, పెద్దపల్లి పార్లమెంట్ మాత్రం అత్యధిక ఓటర్లున్న నేతకాని కులస్తులకు ఇచ్చే యోచనలో అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.



# రోడ్డు పనులను పూర్తిచేయాలి

**మంచిర్యాల, విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం సబ్ స్టేషన్ నుండి 10 కిలోమీటర్ల దూరంలో సాలిగం స్టేజి వరకు రోడ్డు వెడల్పులో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం ఉన్న కాస్త సింగిల్ రోడ్డు తీశారు. గత ప్రభుత్వంలో కన్నెపల్లి సబ్ స్టేషన్ నుండి శాలిగాం వరకు డబల్ రోడ్డు పనులు ప్రారంభించడం మొదలుపెట్టారు. ఈరోజు వరకు గత ప్రభుత్వంలో ప్రారంభించిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పూర్తి కాలేక పోతుంది. నిత్యం వందల సంఖ్యలో ఆటోలు బైకులు బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి నుండి కొమరం భీం జిల్లా దహేగాం, పెంచికల్పేట్, మోట్లగూడెం, రాంపూర్ వరకు ఆటోలు బైకులు, ఆర్టీసీ బస్సుల ద్వారా వేల సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల బైకులు కంకర్ వేసి విడిచిపెట్టిన రోడ్డుపై వెళ్లడం వలన బైక్ లు కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులు ఎమర్జెన్సీ హాస్పటల్, గర్భిణీ స్త్రీలను దహేగాం మండల్ బెల్లంపల్లి కి వచ్చుటకు ఖాళీగా ఉంది కన్నెపల్లి సబ్స్టేషన్ వరకు వచ్చుటకు 45 నిమిషాల సమయం పడుతుంది. ఇప్పటికైనా ఇప్పుడున్న ప్రభుత్వం కన్నెపల్లి సబ్స్టేషన్ నుండి సాలింగం వరకు కంకర్ వేసి విడిచిపెట్టిన రోడ్డును బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవ తీర్చుకొని వీలైనంత తొందరలో రోడ్డు పనులు ప్రారంభించాలని చెప్పి వారికి తెలియజేస్తున్నాం అని అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ చర్యలు తీసుకొని వీలైనంత తొందరలో రోడ్డు పనులను పూర్తి చేయించాలని ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు కోరారు.




# నాగర్ కర్నూల్ గడ్డపై బిజెపి జెండా ఎగరేస్తాం

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తామని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, కల్వకుర్తి జెడ్పిటిసి భరత్ ప్రసాద్, జిల్లాకు చెందిన జక్కా రఘునందన్ రెడ్డి తదితర నాయకులు గురువారం బిజెపి అగ్ర నాయకుల సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఎంపీ రాములు అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై దళిత వర్గాలలో వారి హక్కులకై నిరంతరం కృషిచేసిన నేతగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినందుకు వారికి హృదయ పూర్వక కార్యకర్తల తరపున స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి డికే అరుణ, మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో ఢిల్లీలోని బిజెపి కార్యాలయంలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు నరసింహ, మోహన్ రెడ్డి, బృంగి వివేకానంద, జంగయ్య యాదవ్, రామస్వామి, చందు ముదిరాజ్, మట్టా పరమేష్ గౌడ్, శ్రీకాంత్ చారి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా తాత్విక దృక్పథాలు ప్రభుత్వాలు విస్మరించాయి.

## ప్రొఫెసర్ కొండా నాగేశ్వరావు




**విశాలభారతి, హైదరాబాద్:** విద్యా తాత్విక దృక్పథాలను ప్రభుత్వాలు విస్మరించాయని ప్రొఫెసర్ కొండా నాగేశ్వరావు అన్నారు. గురువారం పిడిఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గడ్డం శ్యామ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు నూతన ప్రభుత్వం అంశంపై మార్క్స్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వర రావు హాజరై మాట్లాడారు.


చైనా, రష్యా దేశాలు విద్యను మానవ వనరులను ఉత్పత్తి చేసే కేంద్రాలు చూస్తుంటే మనదేశంలోని ప్రభుత్వాలు విద్య తాత్విక దృక్పథాలు విస్మరించారని అన్నారు. దాంతో విద్యకు అనాధి నుంచి పాలకవర్గ పార్టీలు సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ, విద్యా కార్పోరేటికరణను, ప్రైవేటికరణను ప్రోత్సహించారని పేర్కోన్నారు. భౌతిక సమస్యలతో పాటు భావజాల వ్యాప్తి ఉద్యమాలు విస్తృతంగా నిర్వహించాలని అప్పుడే పాలకవర్గ పార్టీలు విద్యపై దృష్టి పెట్టే విధంగా వత్తిండి చేయొచ్చని తెలిపారు. అందులో భాగంగా అప్రజాస్వామిక నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

TLF రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమ ఓట్ల శాతంలో విద్యార్థులను లెక్కిస్తూ విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. విద్యా కార్పొరేటికరణ మూలంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అవ్వుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆజాద్, ఎస్ఎఫ్ఐ లెనిన్, ఎఐడిఎస్ఓ నితీష్, ఎస్ఎస్ఎఫ్ చార్వాకలు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేయమని రేవంత్ సర్కార్ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి సహకరించిన విద్యాశాఖ అధికారుల అవినీతిపై విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని పేర్కోన్నారు. తమ డిమాండ్స్ సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి శ్రీను, విద్యా నగర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌతం, ఆసిఫ్, ఓయూ నేత గణేష్, జిల్లా నాయకులు జి.గణేష్, పవన్, జేటంగి గణేష్, ప్రవలిక, షాబాన, మహేష్, చరణ్, గణేష్, సంపత్ తదితరుల పాల్గొన్నారు.



# వారెవ్వా వాచ్ మెన్ , మూడు జాబ్స్ కొట్టాడు

- ఈఎమ్మార్సీలో రాత్రి పూట వాచ్ మెన్ గా ప్రవీణ్
- టీజీటి, పీజీటి, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు
- ఈఎమ్మార్సీ డెరైక్టర్ రఘుపతి సత్కారం



**సికింద్రాబాద్, విశాలభారతి :** ఒక జాబ్ కొట్టలంటేనే ఎన్నో వ్యయప్రయాసలకు కోరుస్తున్నా సమయంలో ఏకంగా మూడు జాబ్ లు కొట్టి వావ్ అనిపించాడు. ఆకలి, పట్టుదల, నిరంతర కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు ప్రవీణ్. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ (EMRC)లో రాత్రిపూట వాచ్ మెన్ గా పని చేస్తున్న ప్రవీణ్ పది రోజుల వ్యవధిలోనే మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు. ఇటీవలే తెలంగాణ గురుకుల విద్యాలయాల బోర్డు ప్రకటించిన ఫలితాల్లో టీజీటి, పీజీటి, జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొన్కల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ ప్రాధమిక విద్య నుంచి డిగ్రీ వరకు జెన్నారంలో పూర్తి చేశారు. ప్రవీణ్ తండ్రి పెద్దులు మేస్త్రీ పనిచేస్తుండగా తల్లి పోసమ్మ బీడీ కార్మికురాలిగా పనిచేస్తు ప్రవీణ్ ను చదివించింది. తల్లిదండ్రులు కష్టాన్ని చూసిన ప్రవీణ్ ఉన్నత ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఎంకాం, బీఈడీ, ఎంఈడీ ఓయూ క్యాంపస్ లో చదుపుకున్నారు. ఖర్చుల కోసం ఈఎమ్మార్సీ లో ఐదేళ్లుగా వాచ్ మెన్ గా ఉద్యోగం చేస్తూనే పోటీ పరీక్షలకు సిద్దమయ్యాడు. అతని పట్టుదల, కష్టం ఫలించి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. ప్రవీణ్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం పట్ల ఈఎమ్మార్సీ డైరెక్టర్, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రవీణ్ స్పూర్తితో పేదరికాన్ని జయించేందుకు విద్యార్థులు, యువత ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ను ఈఎమ్మార్సీ డెరైక్టర్ రఘుపతి ఉద్యోగులు సన్మానించారు

# ఆస్తి పన్ను చెల్లింపుపై 90% రాయితీ

- వన్ టైం సెటిల్మెంట్.
- కమిషనర్ త్రిలేశ్వర్ రావు



**మేడిపల్లి, విశాలభారతి:**
పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ ఆస్తి పన్ను చెల్లింపుల కోసం త్వరగా మరియు సౌకర్యవంతంగా సెటిల్మెంట్ చేయడానికి వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రకారం, పన్ను చెల్లింపుదారులకు వర్తించే వారి వడ్డీ మొత్తాలపై 90 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. బకాయి ఉన్న ఆస్తి పన్ను మొత్తం ఆధారంగా వడ్డీ మొత్తం లెక్కించబడుతుంది. ఆస్తి పన్ను తగ్గింపు పథకం 202223 ఆర్థిక సంవత్సరానికి లెక్కించిన వడ్డీ మొత్తానికి మాత్రమే పన్ను రాయితీని కల్పిస్తున్నట్లు కమీషనర్ త్రిళేశ్వర్ రావు తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాయితీ పొందాలని ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధి లో భాగస్వాములు కావాలని సూచించారు.




# డిఎస్సి నోటిఫికేషన్ లో పిఈటిలకు అన్యాయం.

## ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శాంగటి రాజేష్

**సికింద్రాబాద్, విశాలభారతి:** గురువారం విడుదల చేసిన డిఎస్సి నోటిఫికేషన్ లో వ్యాయామ ఉపాద్యాయులకు అతి తక్కువ పిఈటి పోస్టులు ఇవ్వడం సరైంది కాదని స్టూడెంట్ పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాంగటి రాజేష్ అన్నారు. గురువారం వ్యాయామ నిరుద్యోగ ఉపాద్యాయుల సమావేశం ఓయూ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్ఎఫ్ చీఫ్ అడ్వాయిజర్ బిక్కుసాని ప్రశాంత్ ఉస్మానియా యూనివర్సిటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొపెసర్ లు వడ్డేపల్లి సత్యనారాయణ ప్రో., దీప్ల ప్రో. మల్లికార్జున్ హాజరయ్యారు. శాగంటి రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి నోటిఫికేషన్ పీఈటిపీడీ, పోస్టులు 182 మాత్రమే చాలా దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెసు పార్టీ అభయహస్తం మ్యానిఫెస్టోలో పాఠశాలలు కాలేజ్ లు, యూనివర్సిటీలలో ఉన్న పిఈటిపిడి పోస్టులను భర్తీ చేస్తామని ,ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, ఏస్ ఎస్ ఎఫ్ రాష్ట్రం వర్కింగ్ అధ్యక్షుడు గుండు నాగయ్య చాలికంటి వినోద్ కుమార్ మహేందర్ నిరుద్యోగు ప్రవేట్ పి ఈ టి సంఘం అధ్యక్షుడు సైదులు గౌడ్ ,ఓయూ అధ్యక్షుడు గణేష్, కేయూ అధ్యక్షుడు ఉంద్రాతి లెనిన్ మహిళ అధ్యక్షురాలు మనుశ్రీ , పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం

## పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, విశాలభారతి:**
శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో ఐదవ రోజు స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, వేదపండితులతో కలిసి పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. మొదట శ్రీ స్వామి వారి దర్శనమనంతరం చండీ హోమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. స్వామి వారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి



**నాచారం, విశాలభారతి:**
జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న భూగర్భ డ్రైనేజ్ అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజన్ శేఖర్ పాల్గొన్నారు.

# మళ్లీ ఓడిన హైదరాబాద్

- కోల్‌కతా థండర్‌బోల్ట్స్ మెరుపు విజయం
- ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024



**చెన్నై:** ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024 సీజన్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ పరాజయాల పరంపర కొనసాగుతుంది. గ్రూప్ దశలో బ్లాక్‌హాక్స్ ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగో పరాజయం చవిచూసింది. గురువారం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కత థండర్‌బోల్ట్స్ చేతిలో 815, 815, 1511, 1820తో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఓటమి చెందింది. హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ కీలక ఆటగాళ్లు హేమంత్, జొసెఫ్, లాల్ సుజన్ అంచనాలను అందుకోలేదు. కోల్‌కతా థండర్‌బోల్ట్స్ ఆటగాళ్లు వినిత్, అమిత్, కుకూర్‌లు ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. హైదరాబాద్ బ్లాక్‌హాక్స్‌కు ఇది వరుసగా మూడో ఓటమి కావటం గమనార్హం. కోల్‌కతా థండర్‌బోల్ట్స్ మిడిల్ బ్లాక్ అశ్వల్ రాయ్ 'గేమ్ ఛేంజర్' అవార్డు అందుకోగా..వినీత్ కుమార్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు సాధించాడు. హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ తొలి రెండు సెట్లలో ఆరంభంలో వరుస పాయింట్లతో చూపించిన జోరు.. ఆ తర్వాత కొనసాగించటంలో విఫలమైంది. కోల్‌కతా థండర్‌బోల్ట్స్ మ్యాచ్‌లో బ్లాక్‌హాక్స్ తొలి సెట్లో లిబరో బలహీనత దెబ్బతీయగా.. రెండో సెట్లో ఎటాకర్లు దెబ్బకొట్టారు!. తొలి సెట్‌లో తొలుత 42తో ముందంజ వేసిన బ్లాకహాక్స్ వరుస పాయింట్లు కోల్పోయి 48తో నాలుగు పాయింట్ల వెనుకంజలోకి వెళ్లింది. విరామం అనంతరం సైతం బ్లాక్‌హాక్స్ కోలుకోలేదు. 158తో తొలి సెట్ కోల్‌కత కైవసం చేసుకుంది. రెండో సెట్‌ను సైతం హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ దూకుడుగా మొదలుపెట్టింది. థండర్‌బోల్ట్స్‌పై ఆధిక్యం సాధించింది. కానీ మిడిల్ బ్లాక్ సహా ఎటాకింగ్‌లో వైఫల్యం ప్రతికూల ప్రభావం చూపించింది. రాయ్ అశ్వల్, వినీత్, అమిత్ క్రమం తప్పకుండా పాయింట్లు సాధించటంతో కోల్‌కతా థండర్‌బోల్ట్స్ రెండో సెట్‌ను సైతం 158తో సొంతం చేసుకుంది. 20 ఆధిక్యంతో విజయానికి చేరువైంది. చావోరేవో తేల్చుకోవాల్సిన మూడో సెట్ లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ గట్టిగా పుంజుకుంది. 86తో ఆధిక్యంలో నిలిచిన బ్లాక్‌హాక్స్ రెట్టించిన ఉత్సాహంతో కనిపించింది. కోల్‌కతా సూపర్ పాయింట్‌ను గెల్చుకున్న బ్లాక్‌హాక్స్ 116తో ఆధిక్యం మెరుగుపర్చుకుంది. సమష్టి ప్రదర్శనతో 1511తో మూడో సెట్‌ను నెగ్గిన బ్లాక్‌హాక్స్ మ్యాచ్ రేసులోకి వచ్చింది.

**ఉత్కంఠగా నాలుగో సెట్..**

కీలక నాలుగో సెట్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. విరామ సమయానికి కోల్‌కతా థండర్‌బోల్ట్స్ 87తో ముందంజ వేసినా హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ గొప్పగా పుంజుకుంది. సూపర్ పాయింట్ నెగ్గి కోల్‌కతా థండర్‌బోల్ట్స్ స్కోరును 1313తో సమం చేసిన బ్లాక్‌హాక్స్ ఆ తర్వాత నువ్వా నేనా అన్నట్టు సాగిన గేమ్‌లో గట్టి పోటీ ఇచ్చింది. 1818 వరకు సాగిన నాల్గో సెట్ ఉత్కంఠను కోల్‌కతా వరుస పాయింట్లు సాధించి 2018తో నాల్గో సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# 'గామి' చాలా అరుదైన చిత్రం. ట్రైలర్ చాలా బావుంది

.: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి' షోరీల్ ట్రైలర్ ఈ రోజు ప్రసాద్స్‌లోని PCX స్క్రీన్‌లోగ్రాండ్ గా లాంచ్ చేశారు . సినిమా యొక్క గ్రాండ్ స్కేల్, గ్రాండియర్ ని ప్రజెంట్ చేయడానికి ఈ బిగ్ స్క్రీన్‌ని ఎంచుకున్నారు మేకర్స్. పిసిఎక్స్ ఫార్మాట్ లో తొలిసారిగా విడుదల చేసిన ట్రైలర్‌ను మాన్‌స్ట్రస్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేశారు. 'నేనెవరి నో, అసలు ఎక్కడి నుంచి వచ్చానో, నాకీ సమస్య ఎప్పటినుంచి వుందో, ఎంత ప్రయత్నించినా గుర్తు రావడం లేదు' అని విశ్వక్ సేన్‌తో తనను తాను ప్రశ్నించుకునే సన్నివేశంతో ట్రైలర్‌ను ఓపెన్ అవుతుంది. కొందరు అఘోరాలు అతన్ని రక్షిస్తారు. వారు తమ మేలు కోసం ఆ ఆశ్రమాన్ని విడిచిపెట్టమని అడుగుతారు. తన వ్యాధికి ఎక్కడ మందు దొరుకుతుందో మాస్టర్ వివరాలు తెలియజేస్తాడు. అతను గడువులోపు హిమాలయాలలోని ఒక నిర్దిష్ట ప్రదేశానికి చాలా దూరం ప్రయాణించాలి, లేకపోతే అతను మరో 36 సంవత్సరాలు వేచి ఉండాలి. మరోవైపు, ఏకకాలంలో ఒక దేవదాసి, ఒక శాస్త్రవేత్త తన క్లినికల్ ట్రయల్స్ చేస్తున్న మరో రెండు కథలు కూడా చూపించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా బావుంది. చాలా అరుదైన సినిమా ఇది. ఆరేళ్ళు పాటు ఒక సినిమాని అంకితభావంతో చేయడం మామూలు విషయం కాదు. యాక్టర్స్, డైరెక్టర్, నిర్మాతలకు చాలా పాషన్ వుంటేనే ఇది సాధ్యమౌతుంది. మేకప్ అందుబాటులో లేనప్పుడు విశ్వక్ స్వయంగా మేకప్ చేసుకున్న సందర్భాలు వున్నాయి. సౌండ్ డిజైన్ కలర్ గ్రేడింగ్ చాలా టెర్రిఫిక్ గా వున్నాయి. థియేటర్స్ లో చూసేటప్పుడు మంచి ఎక్స్ పీరియన్స్ వస్తుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది. ఈ సినిమా తప్పకుండా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. కథని చాలా డిఫరెంట్ గా చెప్పారు. టీం అందరికీ గుడ్ లక్. మార్చి 8న తప్పకుండా చూడండి.

# ఈ బ్యూటీ అక్కడ ఎన్నాళ్లకెన్నాళ్లకు?

ప్రగ్యా జైశ్వాల్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'మిర్చి లాంటి కుర్రాడు' నుంచి 'సన్నాఫ్ ఇండియా' వరకూ పడతా లేస్తా సినిమాలు చేసింది. అంతకు ముందే కోలీవుడ్ లో ఎంట్రీ.. ఆ తర్వాత బాలీవుడ్ లోనూ లాంచ్ అయింది. ఈ రెండు భాషలకంటే బెటర్ గా తెలుగు లోనే సినిమాలు చేసింది. ఇక్కడ కూడా కెరీర్ చరమాంకానికి చేరుకోవడం తో పాటు తమిళ్..హిందీ భాషల్లో కూడా అవకాశాలు రాకపోవడంతో ఇక పరిశ్రమ నుంచి ఎగ్జిట్ అవ్వాల్సిందే అన్న విమర్శలు ఎదుర్కుంది. కానీ ప్రగ్యా మాత్రం ప్రయత్నాలు ఏనాడు ఆపలేదు. అభిమానులకు నిరంతరం ఇన్ స్టా ద్వారా టచ్ లో నే ఉంది. హాట్ ఫోటోలతో అలరించే ప్రయత్నంలో కొంత వరకూ సక్సెస్ అయింది. అవకాశాలు లేవు అనే మాట తప్పు! అభిమానుల్లోనే ఉన్నాను అనే పాజిటివ్ సైన్ తో ముందుకెళ్లింది. అనుకున్నట్లుగానే తన తొమ్మిదేళ్ల క్రితం నాటి కల నిజమయ్యే మరో అవకాశం అందుకుంది. అవును అమ్మడికి మళ్లీ బాలీవుడ్ నుంచి పిలిచి అవకాశం ఇచ్చింది. అక్షయ్ కుమార్ ..తాప్సీ ..వాణీ కపూర్ నటిస్తోన్న 'ఖేల్ ఖేల్ మే' చిత్రంలో ప్రగ్యా అవకాశం అందుకుంది. ఇందులో అమ్మడు ఓ కీలక పాత్ర పోషిస్తుందిట. అక్షయ్ కుమార్ తో పోటా పోటీ సన్నివేశాలున్నాయట. ఈ చిత్రాన్ని ముదస్సర్ అజీజ్ తెరకెక్కిస్తున్నాడు. ఇది ఇటాలియన్ సినిమా కి రీమేక్ గా రూపొందుతుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఉదయ్ పూర్ లో జరుగుతుంది. త్వరలోనే ప్రగ్యాజైశ్వాల్ షూట్ లో జాయిన్ కానుందిట. ప్రగ్యా రెండవ సినిమా బాలీవుడ్ లోనే చేసింది. అదే 'టిటూ ఎంబీఏ'. అందులో నిశాంత్ దాహియాకి జోడీగా నటించింది. అమిత్ వాత్స్ దర్శకత్వం వహించిన చిత్రమిది. ఇది బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం సాధించలేదు. ఆ తర్వాత ప్రగ్యాకి హిందీలో మరో అవకాశం రావడానికి తొమ్మిదేళ్లు పట్టింది.



# 'వళరి' ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది



: బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్

శ్రీరామ్, రితికా సింగ్ ప్రధాన పాత్రలలో నటించిన యూనిక్ హారర్ మూవీ 'వళరి'. ఎం మృతిక సంతోషిణి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కె సత్య సాయిబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో మార్చి 6వ తేదీ నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యం బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ముఖ్య అతిధిగా 'వళరి' ట్రైలర్ ని గ్రాండ్ గా రిలీజ్ చేశారు. 'వెంకటాపురం బంగ్లా డీటెయిల్స్ కావాలి'.. 'ఆ బంగ్లా గురించి మీకు తెలుసా?' 'అది దెయ్యాల కొంప'.. ఇలా మూడు డిఫరెంట్ క్యారెక్టర్స్ చెప్పే డైలాగ్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ట్రైలర్ లో హారర్ ఎలిమెంట్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వున్నాయి. రితికా సింగ్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో కట్టిపడేసింది. శ్రీరామ్ పాత్ర కూడా కీలకంగా వుంది. దర్శకురాలు మృతిక సంతోషిణి చాలా గ్రిప్పింగ్ నేరేషన్ తో ఈ సినిమాని రూపొందించారని ట్రైలర్ చూస్తుంటే అర్ధమౌతుంది. కెమరాపనితనం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్ లో వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ..'వళరి' ట్రైలర్ చాలా బాగా నచ్చింది. ట్రైలర్ లో కట్స్ చాలా బావున్నాయి. చాలా క్రియేటివ్ గా వుంది. ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. దర్శకురాలు సంతోషిణి కి అభినందనలు. 'వళరి' టైటిల్ ఆకట్టుకునేలా వుంది. ఒకవైపు రాజమౌళి గారితో పని చేసిన ఎడిటర్ తమ్మిరాజు గారు ఈటీవీలో పని చేసిన కృతజ్ఞతతో ఈ సినిమాకి పని చేయడం ఆయన డెడికేషన్, ప్యాషన్ ని తెలియజేస్తుంది. రామోజీ సంస్థల నుంచి ఏ ప్రోడక్ట్ వచ్చినా అది తెలుగువారింట్లో ఒక స్థానం సంపాదించుకుంటుంది. ఇప్పుడు సాలిడ్ గా ఓటీటీ ఎంట్రీ ఇచ్చారు. రామోజీ సంస్థ నిర్మించిన ఓ సినిమాకి గెస్ట్ గా రావడం గర్వంగా భావిస్తున్నాను. శ్రీరామ్ అప్పటికి ఇప్పటికీ ఒకేలా వున్నారు. ట్రైలర్ లో రితికా నటన అద్భుతంగా వుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. ఈటీవీ విన్ తో కలసి పని చేయడానికి ఎదురుచూస్తున్నాను. మార్చి 6న ఈటీవీ విన్ లో 'వళరి'ని మిస్ కావద్దు'' అన్నారు.

# మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవి మూవీస్ శివలెంక కృష్ణ ప్రసాద్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడో సినిమా

శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రేక్షకులకు మంచి మంచి చిత్రాలు అందించి తన అభిరుచి చాటుకున్నారు ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్. అగ్ర కథానాయిక సమంత 'యశోద'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్నారు. లెజెండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ బయోపిక్ '800'కి సమర్పకులుగా వ్యవహరించారు. ఇప్పుడు ఫీల్ గుడ్ చిత్రాల దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటితో కొత్త సినిమా ప్రారంభించడానికి సిద్ధమయ్యారు. మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణ ప్రసాద్ కలయికలో తొలి సినిమా నాని 'జెంటిల్ మన్'. బాక్సాఫీస్ విజయంతో పాటు విమర్శకుల ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత సుధీర్ బాబు, అదితీ రావు హైదరీ జంటగా సూపర్ హిట్ సినిమా 'సమ్మోహనం' చేశారు. ఇప్పుడు చేయబోయేది వాళ్ళిద్దరి కలయికలో ముచ్చటగా మూడో సినిమా. ఇందులో ప్రియదర్శి కథానాయకుడిగా నటించనున్నారు. హీరోగా 'బలగం' సినిమాతో ఆయన భారీ విజయం అందుకున్నారు. మార్చి నెలాఖరు నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలు కానుంది. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.



# 'అరి' నుంచి వినోద్ వర్మ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ విడుదల




ఆర్ వీ రెడ్డి సమర్పణ లో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషు మారం రెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటించిన వినోద్ వర్మ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ను ఇవాళ విడుదల చేశారు. ఓ పెద్ద లైబ్రరీలో ఇంపార్టెంట్ విషయాలు నోట్ చేసుకుంటున్న వినోద్ వర్మ స్టిల్ ఇంట్రెస్టింగ్ గా కనిపిస్తోంది. 'అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. ఈ మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది. త్వరలోనే 'అరి' సినిమాను గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా హిందీ రీమేక్ పై బాలీవుడ్ స్టార్ హీరో అభిషేక్ బచ్చన్ ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే 'అరి' సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు.



# సౌత్ మార్కెట్ కోసం జాన్వి మాస్టర్ ప్లాన్..?

శ్రీదేవి తనయ జాన్వి కపూర్ సౌత్ మార్కెట్ మీద పూర్తి ఫోకస్ చేస్తుంది. బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న అమ్మడు తెలుగులో ఎన్.టి.ఆర్ తో దేవర సినిమాకు సైన్ చేసిన విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వి పాత్ర కూడా ఆడియన్స్ ని అలరిస్తుందని అంటున్నారు. దేవర రిలీజ్ అవ్వకుండానే చరణ్ బుచ్చి బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో కూడా జాన్వి ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న RC16 వ సినిమాలో కూడా జాన్వి నటించడం ఆ సినిమాతో ఆమెకు ఆమెతో ఆ సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాలతో పాటుగా సౌత్ ఆడియన్స్ ని మరింత ఆకట్టుకునేందుకు సోలో ప్రయత్నాలు చేస్తుంది జాన్వి కపూర్. సౌత్ సినిమాల్లో కమర్షియల్ సినిమాలతో పాటుగా ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు డిమాండ్ ఉంటుంది. అందుకే జాన్వి కూడా అలాంటి ఒక ప్రయోగాన్ని చేయాలని చూస్తుందట. కేవలం కమర్షియల్ సినిమాల్లో నటించినంత మాత్రాన స్టార్ క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. కెరీర్ కొన్నాళ్లు సక్సెస్ ఫుల్ గా కొనసాగించాలంటే డిఫరెంట్ అటెంప్ట్ చేయాల్సి ఉంటుంది. అందుకే జాన్వి కపూర్ కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో అలరించాలని చూస్తుంది. తన మేనేజర్ కి సౌత్ నుంచి ముఖ్యంగా తెలుగు నుంచి కథానాయికా ప్రాధాన్యత ఉన్న కథలు వచ్చినా సరే తాను చేస్తానని చెప్పిస్తుందట. తెలుగులో శ్రీదేవి తన అభినయంతో స్టార్ రేంజ్ తెచ్చుకున్నారు. ఆమె పంథాలోనే జాన్వి కపూర్ అలాంటి ప్రయోగాలే చేయాలని చూస్తుంది. జాన్వి అలాంటి అటెంప్ట్ చేస్తే ఆమె సౌత్ కెరీర్ కి మంచి మైలేజ్ వచ్చే అవకాశం ఉంటుంది. జాన్వి కపూర్ దేవర, ఆర్సీ 16 సినిమాలతో పాటుగా ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు కూడా ఓకే అనేస్తుంది. మరి జాన్వి కోరుకుంటున్న కథలు ఆమె దగ్గరకు వస్తాయా లేదా అన్నది చూడాలి. దేవర 1 షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా సినిమాను అక్టోబర్ 10న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఎన్.టి.ఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం పై జాన్వి కపూర్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉంది.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నెం 32 టైటిల్ 'శ్వాగ్'



హీరో శ్రీవిష్ణు, దర్శకుడు హసిత్ గోలి 'రాజ రాజ చోర' కంటే ఎక్కువ ఎంటర్ టైనింగ్ గా ఉండబోతున్న మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ కోసం మళ్లీ కలిశారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. శ్రీవిష్ణుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మేకర్స్ సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. సింహం నుండి కిరీటం తీసుకున్న తర్వాత కొత్త నాయకుడిని ఎన్నుకోవడం గురించి అడవిలో జంతువుల మధ్య ఫన్నీ సంభాషణను చూపే కాన్సెప్ట్ వీడియో ద్వారా టైటిల్ అనౌన్స్ చేశారు. సింహం పాత్రకు సునీల్ వాయిస్ ఓవర్ ఇవ్వగా, కోతి పాత్రకు గంగవ్వ వాయిస్ ఓవర్ ఇచ్చింది. చివరగా, టైటిల్ 'శ్వాగ్' అని రివీల్ అయ్యింది. రాజుగా కనిపించిన శ్రీవిష్ణు కాన్సెప్ట్ వీడియోలో ''మగవాడి ఉనికిని నిలబెట్టిన మా శ్వాగణిక వంశానిది' అని చెప్పిన డైలాగు ఆకట్టుకుంది. టీజర్, హిలేరియస్ కాన్సెప్ట్ వీడియోను బట్టి చూస్తే, శ్వాగ్ చిత్రం యూనిక్ కాన్సెప్ట్‌తో అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని అర్ధమౌతోంది. రాజ రాజ చోరా కోసం పనిచేసిన దాదాపు అదే టీమ్ 'శ్వాగ్' కోసం కూడా పని చేస్తుంది.